www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

3



హైదరాబాద్ సంపుటి : 02 సంచిక : 29 శుక్రవారం 30 - 05 - 2025 ఎడిటర్ : పి. జయరాం పేజీలు : 8 వెల : 4



## బెంగాల్‌లో అరాచకం రాజ్యమేలుతోంది

తొలిఅడుగు, న్యూఢిల్లీ : బెంగాల్‌లో వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రధాని నరేంద్ర మోదీ ప్రచారాన్ని ప్రారంభించారు. అలీపుర్‌ద్వార్‌లో నిర్వహించిన సభకు ప్రధాని హాజరయ్యారు. బెంగాల్ బీజేపీ నేతలు ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బెంగాల్‌లో చేపట్టే పలు అభివృద్ది కార్యక్రమాలను మోదీ ప్రారంభించారు. అలీపుర్ద్వార్‌లో గ్యాస్ పంపిణీ ప్రాజెక్టుకు ప్రధాని 2లో..

### పాక్‌లో బహిరంగంగా

## ఉగ్రవాదుల ప్రసంగాలు


**సైఫుల్లా కసూరి భారత్‌పై విద్వేషపూరిత ప్రసంగం**



తొలిఅడుగు, న్యూఢిల్లీ : పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి తమ భారత వ్యతిరేకతను బహిరంగంగా ప్రదర్శించారు. ప్రభుత్వ ప్రతినిధులతో వేదికను పంచుకుంటూ భారత్‌పై విద్వేషపూరిత వ్యా 2లో..

## పీఓకే ప్రజలు మనవాళ్లే, తిరిగి వస్తారు

**పీఓకే త్వరలోనే భారత్‌లో ఏకమవుతుందని ధీమా : రక్షణ మంత్రి**



తొలిఅడుగు, న్యూఢిల్లీ : భౌగోళికంగా వేరుపడి ఉన్నప్పటికీ, పీఓకే ప్రజలు మనవారేనని, ఏదో ఒకరోజు రాజకీయంగా భారత్‌లో తప్పక ఏకమవుతారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. ఆ రోజు ఎంతో దూరంలో లేదని, పీఓకే 2లో..



## బీఆర్‌ఎస్‌లో బాంబ్ పేల్చిన

# కవిత

- తనను పార్టీకి దూరం చేస్తే ఎక్కువ లబ్ధి పొందేది ఎవరో అందరికీ తెలుసు
- జూన్ 2న కొత్త పార్టీపై ప్రకటన వచ్చే అవకాశం ఉందని జాగృతి నేతలు ప్రచారం
- బిఆర్ఎస్ పార్టీని బీజేపీతో కలపాలని చూస్తున్నారని.. ఆది తనకు ఏమాత్రం ఇష్టం లేదని కవిత రాజకీయ బాంబ్ పేల్చారు. తాను ఉంటే కుదరదని, తనను పార్టీ నుంచి బయటకు పంపాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిన కవిత.

తొలిఅడుగు, ప్రధాన ప్రతినిధి : తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలనం రేపారు. తన తండ్రి, పార్టీ అధినేత కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్)కు పార్టీలో వైఫల్యాలు.. పొత్తులు తదితర అంశాలతో ఆరు పేజీల లేఖను రాశారు. దానిని తాజాగా మీడియాకు లీక్ చేశారు. 'మై డియర్ డాడీ' అంటూ ఆప్యాయంగా ప్రారంభమైన ఈ లేఖలో, వరంగల్ సభ విజయం, పార్టీలోని తాజా పరిణామాలపై కవిత విస్తృతంగా చర్చించారు. పార్టీ వ్యూహాలు, నాయకత్వ నిర్ణయాలు, బీజేపీతో సంబంధాలపై స్పష్టత లేని అంశాలను లేఖలో లేవనెత్తారు. ఈ లేఖ తెలంగాణ రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది.మార్చి 2025లో నిర్వహించిన బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు పార్టీకి కీలకమైన మైలురాయిగా నిలిచాయి. వరంగల్ సభను విజయవంతంగా పేర్కొంటూ, కవిత ఈ వేడుకలకు ముందు, తర్వాత జరిగిన పరిణామాలను లేఖలో విశ్లేషించారు. సభలో పాజిటివ్, నెగటివ్ అంశాలపై ఆమె ఫీడ్‌బ్యాక్ అందించారు, పార్టీ వ్యూహాల్లో మెరుగుదలకు సూచనలు చేశారు.సిల్వర్ జూబ్లీ సభలో బీజేపీపై కేవలం రెండు నిమిషాలు మాట్లాడడం, 2లో..

### బొగత వాటర్ ఫాల్స్‌కు

## పోటెత్తిన పర్యాటకులు



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: తెలంగాణ నయాగరా బోగత జలపాతాలలో తొలకరి వరద నీరు జాలువారుతుంది.. 50 అడుగులు ఎత్తునుండి పాలధారలా జాలువరుతున్న జలపాతాలను వీక్షించేందుకు జనం పరుగులు పెడుతున్నారు..జలపాతాలలో జలకాలాడుతూ తనివితీరా ఎంజాయ్ చేస్తున్నారు. ఎండలు మండిపడే రోహిణి కార్తెలోనే రుతు పవనాల రాకతో వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయి.. మే నెలలో బోసిపోయి కనిపించే జలపాతాలకు జలకళ సంతరించుకుంది ఎగువ ప్రాంతాల్లోని చెత్తిస్ గడ్ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో బొగత జలపాతాలకు జలకళ సంతరించుకుంది.. 2లో..

### మావోయిస్టు కీలక నేత

## జూనియర్ హిడ్మా అరెస్టు



తొలిఅడుగు, అల్లూరి జిల్లా : ఆంధ్రా, ఒడిశా సరిహద్దుల్లో పోలీసులు, మావోయిస్టులకు మధ్య గురువారం ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మావోయిస్టు కీలక నేత జూనియర్ హిడ్మాను అరెస్టు చేశారు. పెద్దఎత్తున పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి ఒడిశాలోని కోరాపుట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏవోబీలోని కోరాపుట్ జిల్లా బోయిపర్‌గూడా పోలీసస్టేషన్ పరిధిలోని పేటగూడ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై పక్కా సమాచారం అందుకున్న పోలీసులు.. ఏఎస్పీ పార్థకశ్యప్ నేతృత్వంలో గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం తెల్లవారుజామున కొండపై క్యాంప్ నిర్వహిస్తున్న మావోయిస్టులు కనిపించారు. దీంతో పోలీసులు ఆ కొండను చుట్టుముట్టారు. ఇది గమనించిన మావోయిస్టులు కొండ పైనుంచి పోలీసులపై కాల్పులు జరుపుతూ తప్పించుకున్నారు. మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయిన తర్వాత ఘటనా స్థలంలో పోలీసులు గాలిస్తుండగా.. తప్పించుకోవడానికి ప్రయత్నించిన ఇద్దరు మావోయిస్టుల్లో ఒకరిని పట్టుకున్నారు. అతడిని మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు కుంజమ్ హిడ్మా అలియాస్ జూనియర్ హిడ్మా 2లో..



### పేలుళ్ల కుట్ర కేసులో

## మరో ఇద్దరి అరెస్టు

తొలిఅడుగు, హైదరాబాద్ : పేలుళ్ల కుట్ర కేసులో ఎన్ఐఏ అధికారులు మరో ఇద్దరిని అరెస్టు చేశారు. వీరితో ఇంకా ఎవరెవరితో లింకులు ఉన్నాయన్న కోణంలో ఆరా తీస్తున్నారు. హైదరాబాద్‌తోపాటు విజయనగరంలో టిఫిన్ బాక్స్ బాంబులను పేల్చాలని కుట్రలు చేసిన సిరాజ్, సమీర్‌లను ఇటీవల పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. విచారణలో వరంగల్‌కు చెందిన ఫర్హాన్ మొహియుద్దీన్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన బాదర్, మరికొందరితో సిరాజ్‌కు పరిచయాలున్నట్లు ఎన్ఐఏ గుర్తించింది. అల్-హింద్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ పేరుతో ఓ గ్రూపును ప్రారంభించినట్లు ఎన్ఐఏ ఇప్పటికే నిగ్గుతేల్చింది. పలువురు యువకులను సిరాజ్ ఈ గ్రూపులో చేర్చినట్టుగా నిర్ధారించింది. తాజాగా అరెస్టయిన ఫర్హాన్, కాజీపేటకు చెందిన మరో యువకుడిని ఎన్ఐఏ గురువారం అరెస్టు చేసింది. వీరిద్దరి సోషల్ మీడియా ఖాతాలను జల్లెడపడుతోంది.

## ఇంటికి భోజనానికి పిలిచి అత్యాచారం

**- ఆ ఘటననంతా ఫొటోలు, వీడియోలుగా తీసి బ్లాక్‌మెయిల్**



తొలిఅడుగు, హైదరాబాద్ : స్నేహం పేరుతో ఓ యువతిని కేటుగాడు దారుణంగా వంచించాడు. బ్లాక్‌మెయిల్‌కు దిగి ఆమె నుంచి రూ.20 లక్షలు కాజేసి, ఇంకా రూ.కోటి ఇవ్వాలంటూ బెదిరిస్తున్నాడు. అతడి వేధింపులను భరించలేక ఆ యువతి పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం.. బంజారాహిల్స్‌లో నివసిస్తున్న 24 ఏళ్ల యువతికి 2023 ఫిబ్రవరిలో ఫేస్‌బుక్ ద్వారా మహేంద్రవర్ధన్ అనే వ్యక్తి పరిచయ మయ్యాడు. తాను ఉస్మానియా విశ్వవిద్యాల యంలో పనిచేస్తున్నట్లు ఆమెతో చెప్పుకొన్నాడు. ఇద్దరి మధ్య కొన్నాళ్లు ఫోన్లో మాటలు నడిచాయి. కాఫీషాపకు రమ్మని ఆ వ్యక్తి పిలిస్తే ఆమె వెళ్లింది. అదే ఏడాది ఆగస్టు 15న ఆమెను ఆ వ్యక్తి తన ఇంటికి భోజనానికి ఆహ్వానించాడు. ఇంటికొచ్చిన ఆమెను మాటల్లో పెట్టి మత్తుమందు కలిపిన పానీయం ఇచ్చాడు. అది తాగిన కొద్దిసేపటికి మగతలోకి జారుకున్న ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ దారుణాన్నంతా ఫొటోలు, వీడియోలు తీశాడు. మర్నాడు ఉదయం నిద్రలోంచి మేల్కొన్న ఆమెకు ఆ ఫొటోలు, వీడియోలు చూపించి.. తనకు రూ.20 లక్షలు ఇవ్వాలని, లేదంటే వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానంటూ బెదిరించాడు. తీవ్ర ఆందోళనకుగురైన బాధితురాలు, అతడు అడిగిన ఆ మొత్తాన్ని చేతుల్లో పెట్టింది. కాగా కొన్నాళ్లుగా తనకు రూ.కోటి ఇవ్వాలంటూ బాధితురాలిని మహేంద్రవర్ధన్ డిమాండ్ చేస్తున్నాడు. తాను అంత ఇచ్చుకోలేనని ఆమె వేడుకున్నా.. ఫొటోలు, వీడియోలు నెట్‌లో పెడతానంటూ బెదిరిస్తున్నాడు. వేధింపులు పెరగడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.



## పాక్‌లో బహిరంగంగా
# ఉగ్రవాదుల ప్రసంగాలు

ఖ్యలు చేయడం తీవ్ర కలకలం రేపుతోంది. లాహోర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో లష్కరే తోయిబా ఉగ్రవాది, పహల్గామ్ ఉగ్రదాడి సూత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సైఫుల్లా కసూరి పాల్గొని భారత్‌పై తన అక్కసు వెళ్లగక్కాడు. పంజాబ్ అసెంబ్లీ ప్రావిన్షియల్ స్పీకర్ మాలిక్ అహ్మద్ ఖాత్ ఈ కార్యక్రమానికి హాజరై కసూరితో పాటు వేదికపై ఆసీనులవడం గమనార్హం. పాకిస్థాన్ అణు పరీక్షల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పాకిస్థాన్ మర్కజీ ముస్లిం లీగ్ (పీఎంఎంఎల్) లాహోర్‌లో ఈ ర్యాలీని నిర్వహించింది. ఈ సభలో సుమారు 20 నిమిషాల పాటు ప్రసంగించిన సైఫుల్లా కసూరి భారత్‌పై విమర్శలు చేశాడు. "పహల్గామ్ ఉగ్రదాడికి నన్ను మాస్టర్‌మైండ్ అనడంతో ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఫేమస్ అయ్యాను" అని కసూరి వ్యాఖ్యానించాడు. అంతేకాకుండా, ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత బలగాల దాడిలో మరణించిన ఉగ్రవాది ముదస్సిర్ అహ్మద్ పేరు మీద పంజాబ్ ప్రావిన్స్‌లోని అల్లాఅబాద్‌లో పలు నిర్మాణాలు చేపడతానని కూడా ప్రకటించాడు. ఈ ర్యాలీలో పెద్దయెత్తున భారత వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు, ఐక్యరాజ్యసమితి ద్వారా అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించబడిన హఫీజ్ సయీద్ కుమారుడు, మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది తల్హా సయీద్ కూడా పాలుపంచుకున్నాడు. ఇతను కూడా తన ప్రసంగంలో భారత వ్యతిరేకతను రెచ్చగొట్టేలా మాట్లాడాడు. గతంలో లాహోర్‌లోని నేషనల్ అసెంబ్లీ 122వ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన తల్హా సయీద్, లష్కరే రాజకీయ విభాగమైన పీఎంఎంఎల్ నిర్వహించే కార్యక్రమాల్లో తరచూ కనిపిస్తుంటాడు. పాకిస్థాన్‌లో లష్కరే తోయిబాపై అధికారికంగా నిషేధం అమల్లో ఉన్నప్పటికీ ఆ సంస్థ పీఎంఎంఎల్ అనే ముసుగులో తన కార్యకలాపాలను యథేచ్ఛగా కొనసాగిస్తోంది.

# పీఓకే ప్రజలు మనవాళ్లే, తిరిగి వస్తారు

ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పీఓకే ప్రజలకు భారత్‌తో విడదీయరాని, దృఢమైన సంబంధాలున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. "గ్రేట్ ఇండియా నిర్మించాలన్నదే మా సంకల్పం. పీఓకేలో కొందరు మాత్రమే తప్పుదారి పట్టారు. మనం ఏదైనా చేయగలం, అయితే శక్తితో పాటు సంయమనం కూడా చాలా ముఖ్యం" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. దేశ రక్షణ రంగంలో "మేకిన్ ఇండియా" కార్యక్రమం ప్రాముఖ్యతను "ఆపరేషన్ సిందూర్" నిరూపించిందని ఆయన తెలిపారు. "మనం ఇప్పుడు మన దేశంలోనే ఫైటర్ జెట్లు, మిసైల్ సిస్టమ్స్ నిర్మించుకుంటున్నాం. అంతేకాకుండా, కొత్త తరం యుద్ధ టెక్నాలజీలపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాం," అని మంత్రి వివరించారు. "ఆపరేషన్ సిందూర్" సమయంలో వినియోగించిన దేశీయంగా అభివృద్ధి చేసిన వ్యవస్థలు యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేశాయని రాజ్‌నాథ్ సింగ్ గుర్తుచేశారు. "శత్రువుల రక్షణ కవచాన్ని ఛేదించుకుని మనం ఎంత దూరం వెళ్లగలమో నిరూపించాం. టెర్రరిస్టు స్థావరాలను, ఆ తర్వాత శత్రువులకు చెందిన సైనిక స్థావరాలను ఎలా ధ్వంసం చేశామో మీరంతా చూశారు. మేం ఇంకా చాలా చేయగలం. బలం, నిగ్రహం మధ్య సమన్వయాన్ని ప్రపంచానికి చాటిచెప్పాం" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌పై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాద వ్యాపారాన్ని నడపడానికి పెద్దగా ఖర్చు కాకపోవచ్చు కానీ, దాని వల్ల భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ఈ విషయం ఇప్పుడు పాకిస్థాన్‌కు బాగా అర్థమవుతోందని హెచ్చరించారు.

# బొగత వాటర్ ఫాల్స్‌కు పోటెత్తిన పర్యాటకులు

మొదటిపేజీ తరువాయి ములుగు జిల్లా వాజేడు మండలం చేకుపల్లి సమీపం లోని బోగత జలపాతాలు ప్రస్తుతం చూడడానికి కన్నుల విందుగా కనిపిస్తున్నాయి.. ఎంత దూరం ప్రయాణం చేసినా ఈ జలపాతాలు కంటపడితే చాలు ఆ అలసట మరిచిపోయి తన్మయత్వంతో ఉప్పొంగిపోయేలా చేస్తున్నాయి.. బోగత జలపాతాలు సందర్శనకు వచ్చే జనం తినివితీరా ఎంజాయ్ చేస్తున్నారు.

# మావోయిస్టు కీలక నేత జూనియర్ హిడ్మా అరెస్టు



అలియాస్ మోహన్‌గా గుర్తించారు. హిడ్మా నుంచి ఏకే47 తుపాకీ, 35 రౌండ్ల తూటాలు, 117 ఎలక్ట్రిక్, నాన్ ఎలక్ట్రిక్ డిటొనేటర్లు, రేడియో, కత్తులు, విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరో మావోయిస్టు పరారయ్యాడు.

# బీఆర్‌ఎస్‌లో బాంబ్ పేల్చిన.. కవిత

మొదటిపేజీ తరువాయి బీజేపీతో పొత్తుపై స్పష్టత ఇవ్వకపోవడం లేఖలో కవిత ఆందోళన వ్యక్తం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ బిల్లు వంటి అంశాలపై కేసీఆర్ నోరు విప్పకపోవడంపై అసంతృప్తి వెలిబుచ్చారు. 2001 నుంచి పార్టీలో ఉన్న సీనియర్ నాయకులకు వేదికపై అవకాశం ఇవ్వకపోవడం, నాయకత్వం అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం, తెలంగాణ గీతం మార్పులపై కేసీఆర్ స్పష్టమైన దిశానిర్దేశం చేయలేదని, ఇది కార్యకర్తలను నిరాశపరిచిందని ఆమె తెలిపారు.కవిత లేఖలో బీజేపీతో సంబంధాలపై వ్యక్తిగత బాధను వెల్లడించారు. "బీజేపీ వల్ల నేను చాలా బాధపడ్డాను. వారిని టార్గెట్ చేసి మాట్లాడి ఉంటే బాగుండేది," అని ఆమె పేర్కొన్నారు. బీ ఫారమ్‌ల విషయంలో పాత ఇన్‌చార్జ్‌లకే ప్రాధాన్యత ఇవ్వడంపై కూడా ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు.కవిత రాసిన లేఖ బీఆర్ఎస్‌లో అంతర్గత అసంతృప్తిని, రాజకీయ వ్యూహాలపై స్పష్టత లేని వాతావరణాన్ని బహిర్గతం చేసింది. వరంగల్ సభ విజయవంతమైనప్పటికీ, బీజేపీతో సంబంధాలు, సామాజిక సమస్యలపై నిశ్శబ్దం, నాయకత్వ అందుబాటు లేకపోవడం వంటి అంశాలు పార్టీలో చర్చనీయాంశంగా మారాయి.



# బెంగాల్‌లో అరాచకం రాజ్యమేలుతోంది

మొదటిపేజీ తరువాయి మోదీ శంకుస్థాపన చేశారు. పశ్చిమ బెంగాల్ అభివృద్ధి లేకుండా అభివృద్ధి చెందిన భారతదేశం కల సాధ్యం కాదని ప్రధాని మోదీ అన్నారు. ఈ సందర్భంగా మమత సర్కార్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు ప్రధాని మోదీ. రాష్ట్రంలో అరాచకం రాజ్యం మేలుతోందని, దీనికి ముర్షీదాబాద్ అల్లర్లు నిదర్శనమన్నారు. తృణమూల్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదన్నారు. వేలాదిమంది టీచర్లకు మమత అన్యాయం చేశారన్నారు. బెంగాల్ ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం కోల్పోయారని, ప్రతి సమస్యకు కోర్టులే పరిష్కారం చూపించాల్సిన పరిస్థితి ఉందన్నారు. నేడు దేశంలో 31 కోట్లకు పైగా ఎల్‌పిజి కనెక్షన్లు ఉన్నాయని ఆయన అన్నారు. 2014 కి ముందు, 14 కోట్ల కంటే తక్కువ కనెక్షన్లు ఉండేవి. నేడు ప్రతి గ్రామంలో గ్యాస్ కనెక్షన్ ఉందని ప్రధాని మోదీ అన్నారు. ఉర్జా గంగా గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్ట్ గురించి మీ అందరికీ తెలుసునని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ప్రాజెక్టు గ్యాస్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ వైపు ఒక విప్లవాత్మక అడుగు. ఈ విధానం ప్రకారం, తూర్పు భారతదేశానికి గ్యాస్ పైప్‌లైన్ అనుసంధానించడం జరిగిందన్నారు. భారత ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలన్నీ కొత్త ఉపాధి అవకాశాలను కూడా సృష్టిస్తున్నాయి. దీని వల్ల గ్యాస్ ఆధారిత పరిశ్రమలు కూడా ఊతం పొందాయి. ఇప్పుడు మనం చౌకగా, శుభ్రంగా, అందరికీ సులభంగా లభించే భారతదేశం వైపు అడుగులు వేస్తున్నామన్నారు.




## ఉమ్మడి వరంగల్ కలెక్టర్ల పనితీరుపై
# మంత్రి పొంగులేటి తీవ్ర అసంతృప్తి

తొలిఅడుగు, హైదరాబాద్ : జూన్ 6 నాటికి లబ్ధిదారుల జాబితా, ప్రొసీడింగ్స్ కాపీలు సిద్ధం చేయాలని ఆదేశం నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచన ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్ల పనితీరుపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రజలకు అత్యంత కీలకమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన అనుమతుల మంజూరు ప్రక్రియలో నిర్లక్ష్యం తగదని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని, జూన్ 6వ తేదీలోగా అర్హులైన వారి పూర్తి జాబితాను తయారు చేయాలని ఆయన గడువు విధించారు. కేవలం జాబితా మాత్రమే కాకుండా, సంబంధిత ప్రొసీడింగ్స్ కాపీలను కూడా జతచేసి అందించాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. అదేవిధంగా, వ్యవసాయ సీజన్ సమీపిస్తున్న తరుణంలో రైతులను తీవ్రంగా నష్టపరిచే నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల బెడదపై కూడా మంత్రి దృష్టి సారించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు లేదా ఎరువులు విక్రయిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ నకిలీ దందాను సమర్థవంతంగా అరికట్టేందుకు పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.



# తెలంగాణ పీసీసీలో పలు కీలక కమిటీల ఏర్పాటు

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) కార్యకలాపాలను మరింత బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పలు ముఖ్యమైన కమిటీలను నియమిస్తూ ఏఐసీసీ గురువారం ఢిల్లీలో ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలు, పార్టీ వ్యూహరచన వంటి కీలక అంశాలను పర్యవేక్షించేందుకు 22 మంది సభ్యులతో రాజకీయ వ్యవహారాల కమిటీని ఏఐసీసీ నియమించింది. దీనితో పాటు, పార్టీకి దిశానిర్దేశం చేసేందుకు, కీలకమైన సలహాలు అందించేందుకు 15 మంది అనుభవజ్ఞులతో కూడిన సలహా కమిటీని కూడా ఏర్పాటు చేసింది. వీటితో పాటు, భవిష్యత్తులో చేపట్టబోయే నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియకు సంబంధించి పార్టీ పరంగా వ్యవహారాలు చూసేందుకు ఏడుగురు సభ్యులతో డీలిమిటేషన్ కమిటీని నియమించింది. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'సంవిధాన్ బచావో ప్రోగ్రామ్'ను తెలంగాణలో సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు 16 మందితో ప్రత్యేక కమిటీని, పార్టీలో క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ఏవైనా ఉల్లంఘనలు జరిగితే చర్యలు తీసుకునేందుకు ఆరుగురు సభ్యులతో క్రమశిక్షణా చర్యల కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు ఏఐసీసీ తమ ప్రకటనలో స్పష్టం చేసింది.



# యూట్యూబర్ సన్నీ యాదవ్ అరెస్ట్

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలుగు వ్లాగర్/యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) అధికారులు అరెస్టు చేశారు. మోటార్ సైకిల్‌పై దేశవిదేశాల్లో పర్యటిస్తూ.. వ్లాగింగ్(అక్కడి పరిస్థితులను వివరించే వీడియోలు చేయడం) చేసే సన్నీ.. ఇటీవల పాకిస్థాన్‌ను సందర్శించారు. దీంతో.. పాక్ సందర్శనకు గల కారణాలపై విచారణ జరిపేందుకు ఎన్ఐఏ అధికారులు అతణ్ని చెన్నై విమానాశ్రయంలో అరెస్టు చేశారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టిన నేపథ్యంలో ఉద్రిక్తతలు ఉన్నా.. సన్నీ పాకిస్థాన్‌కు వెళ్లడం వివాదాస్పదమైంది. భారత రహస్యాలను పాక్‌కు చేరవేస్తున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా, మరో 11 మంది అరెస్టు తర్వాత.. ఈ తరహా వ్లాగర్లపై ఎన్ఐఏ నిఘా పెంచింది. ఈ క్రమంలో సన్నీతోపాటు.. మరో ముగ్గురు వ్లాగర్ల కదలికలపై దృష్టి పెట్టినట్లు సమాచారం. సన్నీ యాదవ్ అసలు పాకిస్థాన్‌కు ఎందుకు వెళ్లాడు? ఉద్రిక్తతల తరుణంలో శత్రుదేశాన్ని సందర్శించడానికి కారణమేంటి? అనే కోణంలో అతణ్ని విచారించనున్నట్లు సమాచారం. కాగా.. బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం కల్పించిన కేసులోనూ సన్నీ నిందితుడిగా ఉన్నారు. పంజాగుట్ట కేసులో అతనికి నోటీసులు అందగా.. సూర్యాపేట పోలీసులు కూడా కేసు నమోదు చేశారు.



# అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి





- ☐ మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన..
- ☐ ఏకమైన అధికారులు...అక్రమ నిర్మాణదారులు....?
- ☐ కార్మికుల ప్రాణాలతో చలగాటం...!
- ☐ పర్యవేక్షణను గాలికొదిలేసిన అధికారులు
- ☐ పిర్యాదులను పైసలు గా మార్చకుంటున్న యంత్రాంగం
- ☐ రెసిడెన్సీ పర్మిషన్ తో కమర్శియల్ కాంప్లెక్స్
- ☐ కమీషన్లు, లంచాలకు ఎగబడుతున్న అధికారులు...?

**తొలిఅడుగు, మియాపూర్ :** నిర్మాణంలో ఉన్న ఓ భవనం పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడి భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మియాపూర్ లోని మదీనగూడలో అర్చన హాస్పిటల్ పక్కన ప్లాట్ నం 9 లో నిర్మాణంలో ఉన్న భవనంలో చత్తీస్ ఘడ్ కు చెందిన వికేందర్ రాజ్ ఖాండే (21) కార్మికుడిగా పనిచేస్తున్నాడు. గురువారం ఉదయం ప్రమాదవశాత్తు భవనం నాలుగు అంతస్తు నుండి కింద పడటంతో వికేందర్ తలకు ఇతర భాగాలకు గాయాలు కావటంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. జరిగిన విషయం తెలుసుకున్న మియాపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు. అనంతరం భవన యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**- ఏకమైన అధికారులు, అక్రమ నిర్మాణదారులు....?**

అక్రమ నిర్మాణాలు...ఎక్కడ జరిగిన అడ్డుకోవాల్సిన అధికారులే ఏకంగా అక్రమ నిర్మాణదారులతో కలిసిపోయి ఏకమయ్యారనిపిస్తోంది.. అధికారుల నిర్లక్ష్యం దానికి సాక్ష్యాలుగా కన్పిస్తున్నాయి. మాదీనాగూడ అర్చన హాస్పిటల్ పక్కన జరుగుతున్న నిర్మాణపై వచ్చిన పిర్యాదులను డబ్బుగా మల్చుకుంటున్నారు అధికారులు. అటువంటి అధికారుల తీరుతో అక్రమ బహుళ అంతస్తుల భవనాలు విచ్చల విడిగా వెలుస్తున్నాయి. అయినప్పటికీ అధికారులు ఏదో తాత్కాలిక చర్యలు తప్పా సీరియస్ గా స్పందించకపోవడంతో అక్రమ నిర్మాణాలకు రెక్కలొచ్చినట్లు ఆకాశన్నంటుతున్నాయి. మరో వైపు ఆయా సర్కిళ్ల పరిధిలో చిన్న స్థాయి ఉద్యోగులు సైతం కింగ్ లా మారి వసూళ్లకు ఎగబడుతున్నప్పటికీ ఎటువంటి చర్యలు లేవు. చందానగర్ డివిజన్ లోని మియాపూర్, చందానగర్ తో పాటు ఆయా ప్రాంతాల్లో ఈ విచ్చలవిడి నిర్మాణాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. సంబంధిత ఉన్నతాధికారిగా వ్యవహరించే డీసీ పర్యవేక్షణ లోపమే శాపంగా మారిందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అయితే కింది స్థాయి ఉద్యోగులకు పరోక్షంగా పెద్ద స్థాయి ఉద్యోగుల సంపూర్ణ అండదండలు ఉండడంతోనే ఇలా అధికారులు..అక్రమ నిర్మాణదారులు ఒక్కటయ్యారనే దానికి సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి.

**- ప్రాణాలతో చలగాటం...?**

పొట్ట చేత పట్టుకొని బతుకుదెరువు కోసం వచ్చిన వారి ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. కుటుంబాన్ని పోషించుకుందామనుకొని కష్టాన్ని నమ్ముకునే కూలీల ప్రాణాలు అక్రమ భవన నిర్మాణాల వల్ల గాలిలో కలుస్తున్నాయి. కాగా గురువారం మియాపూర్ లోని మదీనాగూడలో జరిగిన సంఘటన సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. మదీనాగూడలో జరుగుతున్న ఓ భవన నిర్మాణ పనుల కోసం వెళ్లిన చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వికేందర్ రాజ్ ఖాండే (21) మూడో అంతస్తు నుంచి పడి అక్కడకక్కడే మృతి చెందాడు. కాగా ఆ సంఘటన జరిగితే ఆ భవన నిర్మాణానికి సంబందించిన అసలు విషయాలు బయటపడడం కొసమెరుపు.. అధికారుల అంతులేని నిర్లక్ష్యానికి ఈ సంఘటన అద్దం పట్టినట్లు చూపుతుంది.

**- నామ మాత్రపు చర్యలు.**

ఈ భవన నిర్మాణం పై గత నెలలో కె. బాజీరావు అనే వ్యక్తి సర్కిల్ 21 లో పలుమార్లు పిర్యాదు చేసారు. అయిన పట్టించుకోని అధికారులు. అధికారుల నిర్వకానికి విసుగుచెంది బల్దీయ ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మర్చి 17 న పిర్యాదు చేయగా అక్కడ నుండి మర్చి 21న ఆదేశాలు రావటంతో నామమాత్రపు చర్యలతో చేతులుదులుపుకున్నారు. అయితే అధికారులు నామమాత్రపు చర్యలు తీసుకొని ఏదో హడావుడి చేశారే తప్పా పూర్తి స్థాయిలో డిమాలిష్ చేయలేదు. దీంతో అధికారులకు, భవన నిర్మాణదారునికి మధ్య ఏం ఒప్పందం జరిగిందో గానీ యధావిధిగా నిర్మాణం రూపుదిద్దుకుంటుంది. ఇదిలా ఉంటే మరో పక్క ఇదే భవనం పై ట్రాన్స్ కో అధికారులు గత నెల 21న కరెంటు, వాటర్ కనెక్షన్ తొలగించాలని ఉత్తర్వులు జారీ చేశారు. అయినప్పటికీ ఇప్పటికీ ఆ చర్యలు తీసుకోలేదు. దాదాపు నెలకుపైగా అవుతున్న చర్యలు తీసుకోలేదంటే అధికారులు అండదండలు ఉన్నాయనే భావించాల్సి వస్తుంది. కాగా గత సంవత్సరం 19.12.2024లో షోకాజ్ నోటీసు ఇచ్చి.. ఆ తరువాత ఈ సంవత్సరం మార్చి 22న స్పీకింగ్ ఆర్డర్స్ ఇచ్చారు. అయితే స్పీకింగ్ ఆర్డర్స్ ఇచ్చినా పదిహేను రోజుల్లో డిమాలిష్ చేయాలి లేకుంటే జీహెచ్ఎంసీ సిబ్బంది వచ్చి డిమాలిష్ చేస్తారు..దానికి అయ్యే ఖర్చు అక్రమ నిర్మాణదారుడే భరించాల్సి ఉంటుంది. అటువంటి నిబంధనలు ఉన్నా ఆ భవనాన్ని మాత్రం యదేచ్ఛగా నిర్మిస్తుంటే అధికారులు పట్టీ పట్టనట్లుగా చూడడం విస్మయానికి గురి చేస్తుంది.

**- ఒకే నిర్మాణానికి వేర్వేరు అనుమతులు...?**

మియాపూర్ లో మదీనగూడలోని ఈ భవన నిర్మాణానికి 100, 100 గజలకు గాను రెండు అనుమతులు తీసుకోని కలిపి కట్టడం వెనుక మతలాబు ఏమిటో అంతు చిక్కడం లేదు. వంద గజాలకు ఒకసారి మరో వంద గజాలకు వేర్వేరుగా అనుమతులు ఇవ్వడం ఏ నిబంధనలో అర్థం కానీ పరిస్థితి. కాగా సెల్లర్ ఉన్న, సెట్ బ్యాక్ లేకున్నా పట్టించుకోరు. ఇలాంటి నిర్మాణాలలో కార్మికులు కుటుంబాన్ని పోషించుకోవడానికి వందల కిలోమీటర్లు దాటి వచ్చి ఇక్కడ ప్రాణాలు పోవటానికి పరోక్షంగా అధికారులు అటు ఆ భవన నిర్మాణ దారుడు కారణమని చెప్పకతప్పదు. ఇలాంటి అనుమతులతో అధికారులు నిర్మాణదారులకు సంపూర్ణంగా సహకరిస్తున్నారనేది స్పష్టమవుతుంది. ప్రాణాలు గాలిలోకి కలిస్తే కానీ అధికారులు చలనం రాకపోవడం నిజంగా బాధాకరం. ప్రజావాణిలో ఫిర్యాదులతో పాటు స్పీకింగ్ ఆర్డర్లను సైతం పక్కకు నెట్టి యదేచ్ఛగా నిర్మాణం చేసుకుంటుంటే సంవత్సరాల తరబడి అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం నిజంగా బాధాకరం.


**- కమీషన్లు, లంచాలకు ఎగబడుతున్న అధికారులు...?**


అక్రమాలు జరిగితే మాకేంటి.. అనుమతులు లేకుండా అంతస్తులు నిర్మిస్తే మాకెంటి మాకు కావాల్సిన మూటు అప్పజెప్పితే చాలు ఇదే ప్రస్తుత జీహెచ్ఎంసీ అధికారుల పరిస్థితి. దానికి అనేక సాక్ష్యాలు ఉన్నాయి. ఓ సర్కిల్ లో అదనపు అంతస్తు నిర్మాణం కోసం అనుమతి కావాలని సదరు వ్యక్తి వెళ్లి కోరితే అనుమతి ఇవ్వడం కుదరదు.. ఆ ఉన్న భవనాన్ని పూర్తిగా డిమాలిష్ చేసి తిరిగి నిర్మించాలని చెప్పి తిప్పి పంపారు.. పట్టుమని పది రోజులు కాకముందే అదే భవనం పై అదనపు అంతస్తు నిర్మాణం కోసం అనుమతి ఇచ్చారంటే అధికారుల నిర్లక్ష్యం.. అవినీతి ఏ స్థాయిలో పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఇలా ఆయా సర్కిల్ అధికారులు ఎవరికి నచ్చినట్లు వారు వ్యవహరిస్తూ దోచుకుంటుంటే... ఉన్నత స్థాయి అధికారుల నిర్లక్ష్యం ఇలా శాపంగా మారి అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసేలా చేస్తున్నాయి. జనవాణిలో ఫిర్యాదులు, షోకాజ్ నోటీసులు..స్పీకింగ్ ఆర్డర్లు ఇచ్చినా అక్రమ నిర్మాణ దారులను మాత్రం అదుపు చేయకపోవడానికి కారణం తెలవడం లేదు. ఇదిలా ఉంటే ఇన్ని విధాలుగా ఉన్నత స్థాయి అధికారిగా ఉన్న డీసీ దృష్టికి సమస్యను తెచ్చినప్పటికీ అలసత్వం వహించడంలో దాగిన ఆంతర్యమే అంతు చిక్కడం లేదు. ఏది ఏమైనా అదికారుల నిర్లక్ష్యానికి ఎటు చూసినా సామాన్యులే బలి కావాల్సిన పరిస్థితి దాపురించింది.


**- క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం : డీసీ మోహన్ రెడ్డి..**



నిబంధనలకు విరుద్ధంగా భవనాలు నిర్మించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. అనుమతులకు భిన్నంగా ఉన్న నిర్మాణాలను సీజ్ చేస్తాం. ప్రమాదం జరిగిన నిర్మాణం పై ఇప్పటికె కరెంట్, వాటర్ కనెక్షన్ తొలిగించాలని ఆదేశారు జారీచేశాం. కాగా మదీనగూడలో జరిగిన ప్రమాదానికి సంబందించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు.


GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
Office of the Dy. Commissioner
Cir-21, Chanadanagar, SPLZ, GHMC
From, The Deputy Commissioner Circle-21, Chandanagar, SLP Zone, GHMC.
To, The Asst. Engineer, TGSPDCL, Allapur Madeenaguda, Madhapur, Hyderabad.
Lr.No. UC/85/C-21/TPS/GHMC/2022-25
Dt: 21.04.2025
Sub:- GHMC – Chandanagar – Circle-21 – Town Planning Section – Unauthorisedly constructed building ...
[illegible]


GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
Office of the Dy. Commissioner
Cir-21, Chanadanagar, SPLZ, GHMC
From, The Deputy Commissioner Circle-21, Chandanagar, SLP Zone, GHMC.
To, The General Manager, HMWS & SB, Miyapur Hafeezpet Division- 17, Hyderabad.
Lr.No. UC/85/C-21/TPS/GHMC/2022-25
Dt: 21.04.2025
[illegible]


GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
O/o. Deputy Commissioner, Circle No.21, SLPZ, GHMC, Chandanagar.
SPEAKING ORDER
Notice No: UC/85/C-21/TPS/GHMC/2025. Date:22.03.2025.
Sub:- GHMC – Circle No.21.. – TPS – Un-authorised construction of RCC building by Smt. K.Renuka Reddy at Plot No.9 in Sy.No.229/1 Situated at Madeenaguda(V), Serilingampally (M), R.R. Dist. – Personal Hearing ...
[illegible]

## సారధి గ్రాండ్ ప్రారంబించిన ఎమ్మెల్యే గూడెం, రంగారెడ్డి జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా

**తొలిఅడుగు,** అమీన్ పూర్ లో నూతన సారధి గ్రాండ్ ను పఠాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు.గురువారం అమీన్ పూర్ లో నెలకొల్పిన నూతన హెూటల్ ను సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి,అమీన్ పూర్,శంకర్ పల్లి మాజీ సర్పంచ్లు కాటా సుధారాణి శ్రీనివాస్,బిసోళ్ల శ్రీధర్,కార్పొరేటర్లు పుష్ప నాగేష్,పండాల సతీష్ గౌడ్, రంగారెడ్డి జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు యజమానులను అభినందించారు. హైదరాబాద్ శివారు ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి సాధిస్తున్నాయని దాంతో హాస్పిటాలిటి రంగం ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు.అమీన్ పూర్ లాంటి శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో అన్ని హంగులతో బంకెట్ హాల్స్,ఆధునిక వసతి,రెస్టారెంట్ లు ఒకే చోట నెలకొల్పటం శుభ పరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి,ఆంజనేయులు, రాకేశ్,ప్రదీప్ చారి,దేవేందర్ గౌడ్, రవి,సుభాష్,అశోక్, శ్రీనివాస్,నరేశ్, రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.





## టిపిటిఎఫ్ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



తొలిఅడుగు, గజ్వేల్, మే 29 : టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు గజ్వేల్ జోన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు జోన్ కన్వీనర్ జె శ్రీనివాస్ టిపిటిఎఫ్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి టిపిటిఎఫ్ తన వంతు కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నరేందర్ గారు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో పిల్లల సంఖ్య పెంపు కొరకు జిల్లావ్యాప్తంగా టిపిటిఎఫ్ ఒక కార్యక్రమాన్ని చేపడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రాజులు, సీనియర్ నాయకులు రామచంద్రం ,ఎల్లయ్య, శంకర్, దమ్మన్ మల్లయ్య, నర్సింలు గౌడ్, గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, జగదేపూర్ మండల అధ్యక్షులు సత్తయ్య, ప్రధాన కార్యదర్శి పోచం, వర్గల్ మండల అధ్యక్షులు పర్వతం నరసయ్య, ప్రధాన కార్యదర్శి పిల్లి రాములు, రాయపోల్ మండల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, మర్కూర్ మండల ప్రధాన కార్యదర్శి వెంకట్ ,సీనియర్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారందరికీ జోన్ కన్వీనర్ కృతజ్ఞతలు తెలిపారు

## ఇందిరమ్మ అమృతం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క).

**– ప్రభుత్వ ఫలాలు పల్లె ప్రాంతాలకు సక్రమంగా అందాలి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

తొలిఅడుగు, మణుగూరు, మే 29 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కొత్తగూడెం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ఇందిరమ్మ అమృతం పథకం కింద అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారుల కోసం పోషకాహారాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కొత్తగూడెం క్లబ్ లో మంత్రి ధనసరి సీతక్క (అనసూయ) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాలకు మిల్లెట్లు మరియు పల్లీ చిక్కీని అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పోషకాహారాన్ని అందిస్తున్నారు. యూనిసెఫ్ అభివృద్ధి చేసిన అవగాహన మెటీరియల్ ను కూడా ఈ సందర్భంగా ఆవిష్కరించారు, అనంతరం తల్లి తండ్రి లేని అనాధ పిల్లలకు 74,64,000 లక్ష చెక్కును మంత్రి సీతక్క మరియు ఎంపీ ఎమ్మెల్యేల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఈ పోషకాహారాన్ని పంపిణీ చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల ఫలాలు పల్లెప్రాంతాల గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు సక్రమంగా అందేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్, మాజీ ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.










## జీఎం సివిల్ గా పదోన్నతి పై వెళ్తున్న ధనసరి వెంకటేశ్వర్లుని ఘనంగా సత్కరించిన సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు



తొలిఅడుగుణ మణుగూరు, మే 29 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియా సివిల్ విభాగంలో వివిధ హోదాలలో పనిచేసి జిఎం సివిల్ గా కొత్తగూడెం బదిలీపై వెళుతున్న ధనసరి వెంకటేశ్వర్లుని మణుగూరు ఏరియా సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు గురువారం నాడు ఆయన కార్యాలయంలో గౌతమ బుద్ధుని ప్రతిమను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి సివిల్ కాంట్రాక్ట్ కార్మిక నాయకులు అంగోత్ మంగీలాల్, కుంటా రవి మాట్లాడుతూ రెండు వేల పదిహేనులో సివిల్ యస్ ఈ గా మణుగూరులో బాధ్యతలు చేపట్టి అనంతరం డిజిఎం మరియు ఏజీఎం సివిల్ గా పదోన్నతులు సాధించి కొత్తగూడెం హెడ్ ఆఫీస్ సివిల్ చీఫ్ గా పదవీ బాధ్యతలు చేపట్టబోతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరులో సింగరేణి ఉద్యోగులతో ఆయన మమేకమై పనిచేశారని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ఏరియాలో సింగరేణి యాజమాన్యం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అనేక కొత్త నిర్మాణాలకు, అంతర్గత రోడ్లు సకాలంలో నాణ్యతతో కూడిన పనులు పూర్తి చేయటంలో సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా సి ఎస్ ఆర్ నిధులతో సింగరేణి నిర్వాసిత మరియు ప్రభావిత గ్రామాలఅభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయడంలో వివిధ ఫంక్షన్ హాల్ నిర్మాణాలు సకాలంలో ప్రారంభించి పూర్తి చేయడంలో స్థానిక పాఠశాలలకు ఎంతో విలువైన ఫర్నిచర్ అందజేయడంలో గోదావరి వరద ముంపు గ్రామాలకు సింగరేణి సహకారం అందజేయడంలో కరోనా సమయంలో ఎన్నో సేవా కార్యక్రమాలలో ఏరియా జిఎం లకు ఆయన వెన్నుదన్నుగా నిలిచారని అన్నారు. అదేవిధంగా ఏరియా సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు సంబంధించి ఎప్పటికప్పుడు సీఎం పిఎఫ్ లెక్కలు చూపటంలో అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ఏదైనా కష్టం వస్తే నేనున్నానని ఆదుకోవడంలో ధనసరి వెంకటేశ్వర్లు పాత్ర ప్రశంసనీయమని వారు కొనియాడారు. సింగరేణి సివిల్ చీఫ్ గా సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులకు అన్ని విధాలుగా మేలు జరగనున్నదని వారు ఆకాంక్షించారు. సన్మాన గ్రహీత ధనసరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన ఈ స్థాయికి ఎదగటానికి తల్లి సింగరేణి కారణమని అలాగే మణుగూరు అంటే తమకు మన ఊరు గానే భావిస్తానని ఈ ప్రాంత సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు కాంట్రాక్టర్లు భూ నిర్వాసితులు ప్రజలు తనకు అంతటి గౌరవాన్ని ఆప్యాయతను పంచారని వారికి ఎంతగానో రుణపడి ఉంటానని అన్నారు. తనకు అన్ని విధాలుగా ప్రోత్సహించిన ఏరియా జిఎం దుర్గం రాంచందర్ కి సహకరించిన అధికారులకు, సివిల్ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంట రవికుమార్, జి.నాగేశ్వరరావు, కే.గురుమూర్తి, వి.శంకర్, ఎం.సాంబశివరావు, జి. సాయికుమార్, ఏ.వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిటీపీస్ విద్యుత్ ఉద్యోగులు ఉత్తర ప్రదేశ్ లో విద్యుత్ ప్రయివేటికరణను నిరసిస్తూ మెరుపు ధర్నా








తొలిఅడుగు, మణుగూరు, మే 29 : ఉత్తర్ ప్రదేశ్ లో విద్యుత్ ప్రయివేటీకరణను నిరసిస్తూ బీటీపీఎస్ విద్యుత్ ఉద్యోగుల మెరుపు ధర్నాకు దిగారు. దేశంలో అత్యంత పెద్ద రాష్ట్రమైన ఉత్తర్ ప్రదేశ్ లో విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లును వ్యతిరేకిస్తూ బి టి పి ఎస్ విద్యుత్ ఉద్యోగులు కార్మికులు నిరసన తెలియజేస్తూ మెరుపు ధర్నాకు దిగారు. గురువారం బీటీపీఎస్ సర్వీస్ భవన సముదాయం ముందు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల అసోసియేషన్ నాయకుడు రవి ప్రసాద్ , విద్యుత్ కార్మిక సంఘం నాయకుడు వీ.ప్రసాద్ మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని,లేని పక్షంలో దేశవ్యాప్తంగా అన్ని విద్యుత్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నాను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్.రాంచందర్, వీ.అనిల్ కుమార్, ఏ.వెంకట్రాం, బి.కృష్ణ, సిద్దెల హుస్సేన్, సీఐటీయూ నాయకులు వీరా స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి 1.90 కోట్ల క్లెయిమ్ టాటా ఏఐఏ టర్మ్ ఇన్సూరెన్స్

తొలిఅడుగు, గజ్వేల్, మే 29 : సాయి కుమార్ గౌడ్ రోడ్డు ప్రమాదంలో ఆకస్మిక మృతితో వారి కుటుంబం తీవ్ర విషాదంలో పడింది. అయితే ముందుగా తీసుకున్న టాటా ఏ ఐ ఏ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా కుటుంబానికి ఆర్థికంగా భారీ భద్రత లభించింది. సాయి కుమార్ గౌడ్ గజనవరి 17, 2025న టాటా ఏ ఐ ఏ అడ్వైజర్ అయినటువంటి గజ్వేల్ కు చెందిన షేర్పల్లి ఆంజనేయులు ద్వారా వార్షిక ప్రీమియంగా 1,25,127 చెల్లించి టర్మ్ పాలసీ తీసుకున్నారు. మార్చి 9, 2025న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు.అయన నామినీగా ఉన్న అంకంగారి ప్రసన్న ఏప్రిల్ 8న క్లెయిమ్ ప్రక్రియ ప్రారంభించారు. అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించిన అనంతరం మే 19, 2025న క్లెయిమ్ మొత్తం 1,90,00,000 ,వారి ఖాతాలోకి జమ చేయబడింది. పాలసీ తీసుకున్న మూడు నెలల్లోనే అనుకోని ప్రమాదంలో మరణించినప్పటికీ కోటి 90 లక్షల ఇన్సూరెన్స్ డబ్బులను నామిని అయినటువంటి అంకం గారి ప్రసన్న అకౌంట్లో జమ చేయడం జరిగింది.టర్మ్ ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత: ఈ సందర్భాన్ని పురస్కరించుకుని టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఒక సాధారణ ప్రీమియంతో అకాల మరణంలో కుటుంబానికి కోట్లలో భద్రత అందేలా టర్మ్ ఇన్సూరెన్స్ పనిచేస్తుంది. ప్రతి కుటుంబనేత, జీవిత భద్రతకు ఈ కాలంలో టర్మ్ బీమా తప్పనిసరి.ఈ ఉదాహరణ పాలసీ తీసుకున్న మూడు నెలల లోపు ఆక్సిడెంట్ ద్వారా మరణించిన వ్యక్తి కుటుంబానికి కోటి రూపాయల బీమా తో పాటు 90 లక్షల ప్రమాద బీమా ఇవ్వడం జరిగింది, మీకు బీమా విషయంలో ఎలాంటి అపోహలు ఉన్న తొలగించడానికి మేము రెడీగా ఉన్నాము అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఎంప్లాయిస్, ఆదర్శ్ కుమార్, వీరస్వామి, చంద్రశేఖర్, శ్రీకాంత్ లీడర్స్, రాయపోలు ప్రసాద్, దూలం రమేష్, గూడెల్లి రాజు అడ్వైజర్లు, షేర్ పల్లి ఆంజనేయులు, విద్య సాగర్,వెన్నల స్వామి పాల్గొన్నారు. టర్మ్ పాలసీ గురించి అవగాహన పెంచేలా ఈ ఉదాహరణ నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.



# సంపాదకీయం

నేతల మాటలు.. రగిలిన మంటలు

బాధ్యతాయుతమైన వ్యక్తులు మాట్లాడే మాటలు, వ్యవహార శైలి సమాజంలో సామాన్య ప్రజానీకానికి ఆదర్శంగా ఉండాలి. రాజ్యాంగబద్ధమైన పదవులలో ఉన్న ఎంఎల్ఎలు, ఎంపిలు, మంత్రులు జాతి గౌరవాన్ని, దేశ సమగ్రతను పెంపొందించే విధం గా మాట్లాడాలి. దురదృష్టవశాత్తు నేడు దేశంలో ప్రజాప్రతినిధులు మాట్లాడే భాష రోజుకురోజుకూ దిగజారిపోతోంది. జాతి ఐక్యతకు పాటుపడుతామని ప్రమాణం చేసిన వారే జాతి సమగ్రతకు హాని కలిగించేలా మాట్లాడుతున్నారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని సైనికుల త్యాగాలను, సామర్థ్యాన్ని కీర్తిస్తూ వారికి అండగా ఉండాల్సిన రాజకీయ నాయకత్వం సైనికులను అవమానకరపు మాటలతో వేధిస్తోంది. కులాలను, మతాలను సైన్యానికి ఆపాదిస్తూ దిగజారుడు మాటలతో దేశపరువును మంటగలుపుతున్నారు. వారానికో ఎపిసోడ్ మాదిరిగా ప్రజా ప్రతినిధులు చేస్తోన్న అడ్డగోలు, రోత వ్యాఖ్యలతో ప్రజలు దిగ్భ్రాంతికి లోనవుతున్నారు. సైన్యాధికారిణి కల్నల్ సోఫియా ఖురేషిపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి విజయ్ షా నిసిగ్గుగా చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా దేశప్రతిష్టను దిగజార్చాయి. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి మీడియాకు వివరాలు అందించిన కల్నల్ సోఫియా ఖురేషికి మతాన్ని ఆపాదిస్తూ ఉగ్రవాదుల సోదరిగా వర్ణించి దేశగౌరవానికి తలవంపులు తెచ్చాడు. మంత్రి విద్వేషపు మాటలపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు ప్రవర్తించింది. చివరకు ఆ రాష్ట్ర హైకోర్టు మంత్రి వ్యాఖ్యలను సుమోటాగా తీసుకుని కేసు పెట్టమని ఆజ్ఞాపించటంతో అతని నోటిదూల తీవ్రత తెలుస్తోంది. హైకోర్టు కేసు నుంచి విముక్తి కోసం విజయ్ షా సుప్రీం కోర్టు మెట్లెక్కితే క్షమాపణలు చెప్పమని ఆజ్ఞాపించింది.

విజయ్ షా క్షమాపణ చెప్పిన విధానాన్ని కూడా సుప్రీం కోర్టు ఆక్షేపించింది. మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పడానికి అభ్యంతరం ఏంటని నిలదీసింది. ముగ్గురు సభ్యులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయమని మధ్యప్రదేశ్ డిజిపిని ఆదేశించడంతో సిట్ ఏర్పాటు కాబడి మంత్రి వ్యాఖ్యలపై దర్యాప్తు చేస్తోంది. మంత్రి నోటి దురుసుతనంపై దేశంలోని వివిధ వర్గాల ప్రజలు, మేధావులు నిరసనను వ్యక్తం చేసినప్పటికీ మధ్యప్రదేశ్ ప్రభుత్వం అతనిని మంత్రివర్గం నుంచి తప్పించే ప్రయత్నం చేయలేదు. సుప్రీం కోర్టు ఈ వ్యవహారంలో పలు దఫాలుగా విజయ్ షా వ్యాఖ్యలపై అసహనాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేసినప్పటికీ భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం అతనిపై ఏ చర్యా తీసుకోకపోవడం దేశప్రజలను కలవరపెడుతోంది. ఉత్తరప్రదేశ్ సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు మాజీ ఎంపి రామ్ గోపాల్ యాదవ్ బిజెపి నాయకులకు తానేమి తక్కువ కాదన్నట్లు అవాకులు, చవాకులు పేలాడు. సైనికాధికారులకు కులం, మతం అంటగడుతూ విద్వేషాన్ని రాజేశాడు. కల్నల్ సోఫియా ఖురేషిని మత ప్రాతిపదికపై బిజెపి మంత్రి విమర్శలు చేశాడని తను పనికిమాలిన వ్యాఖ్యలు చేశాడు. కల్నల్ సోఫియా ఖురేషి తోపాటు మీడియా బ్రీఫింగ్‌లో పాల్గొన్న వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, వైమానిక దాడులను వివరించిన ఎయిర్ మార్షల్ ఎకె భారతి కులాలను ఎంచి అనుచితంగా మాట్లాడాడు. రాజకీయ నాయకులు ఓటు బ్యాంకును స్థిరం చేసుకోవడానికి దేశంలో కుల, మత, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడం పరిపాటి. దేశ రక్షణకోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడి పనిచేసే సైనికుల మధ్య కులాల అడ్డుగోడలు కట్టడం సరైంది కాదనే ఇంగిత జ్ఞానం కూడా అతనికి లేకపోయింది. రేయింబవళ్లు కంటిమీద కునుకు లేకుండా సరిహద్దులో కాపలాకాస్తున్న సైన్యానికి కులాల, మతాల ముసుగు తొడగడంతో పొరుగు దేశాల ముందు దేశం పరువు మసకబారింది.

మధ్యప్రదేశ్ మంత్రి మాట్లాడిన మాటల మంటలు చల్లారక ముందే ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జగదీష్ దేవ్డా ప్రజలపై, సైన్యంపై విషం చిమ్మాడు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ప్రజలు, సైన్యం ప్రధాని మోడీ కాళ్లకు మొక్కాలని అవమానించే రీతిలో మాట్లాడాడు. వాస్తవానికి ఇతరులకు గౌరవ మర్యాదలు ఇవ్వడంలో మోడీ ఎప్పుడు ముందుంటారు. ప్రధాని తనను కలవడానికి వచ్చే ప్రతిభావంతుల కాళ్లకు నమస్కారం చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. మోడీకి ఇటువంటి నేపథ్యం ఉన్న పరిస్థితులలో దేశ ప్రజలు, సైన్యం ప్రధాని కాళ్లు మొక్కాలని ఉప ముఖ్యమంత్రి చెప్పడంలో ఔచిత్యం ఏమిటో తెలియడం లేదు. సైనికులు తమ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేసినందుకు కాళ్లు మొక్కాల్సి ఉండేనా? సైన్యం ధైర్యసాహసాలతో ఉగ్రవాద స్థావరాలు నేలమట్టం చేసి పాకిస్తాన్‌ను కాళ్ళబేరానికి తీసుకొచ్చినందుకు సాగిలపడాలా? ప్రధానమంత్రి తీసుకునే నిర్ణయానికి ప్రజలు, ప్రతిపక్షాలు మద్దతు ఇచ్చి ఐక్యంగా నిలబడినందుకా? మొదలగు ప్రశ్నలకు కమలనాథుల నుంచి సమాధానం ఆశించడం వృథా ప్రయాసే అవుతుంది. దేశవ్యాప్తంగ ఓ వైపు పాకిస్తాన్ కుతంత్రాలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు దౌత్యప్రచారానికి కమిటీలను నియమిస్తున్న కేంద్ర ప్రభుత్వం, మరోవైపు దేశంలోపల సైన్యంపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న తమ నాయకులను అదుపులో పెట్టలేకపోవడం విస్మయం కలిగిస్తోంది. దేశంలో పహల్గాం ఉగ్రదాడి, అనంతరం జరిగిన ఆపరేషన్ సిందూర్ పరిస్థితులపై బిజెపి నాయకులు మాట్లాడే మాటలకు అడ్డూ అదుపు లేకుండాపోతోంది. తాజాగా హర్యానా బిజెపి రాజ్యసభ సభ్యుడు రామచందర్ జంగ్రా ఉగ్రదాడిలో భర్తల ప్రాణాలు కోల్పోయిన మహిళలపై నోరు పారేసుకున్నాడు. భర్తలను కోల్పోయిన మహిళలకు స్ఫూర్తి, వీరోచిత లక్షణాలు లేవని ఉగ్రవాదులను వేడుకునే బదులు తిరగబడాల్సిందని నాలుకకు పని చెప్పాడు. విచక్షణా రహితంగా కాల్పులు జరుపుతున్న ఉగ్రమూకలపై నిస్సహాయులైన మహిళలు ఏ రకంగా పోరాటం చేస్తారో అతని మేధస్సుకే తెలియాలి. గతంలో జాతిపిత మహాత్మా గాంధీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సేను దేశభక్తుడిగా పార్లమెంటు సాక్షిగా బిజెపి ఎంపి ప్రజ్ఞా సింగ్ ఠాకూర్ కీర్తించింది. రూ. 100 కోసం రైతు చట్టాల వ్యతిరేక నిరసన దీక్షలో మహిళా రైతులు కూర్చున్నారని ఎంపి కంగనా రనౌత్ ఎగతాళి చేసింది. జాతిపితపై, రైతులపై చేసిన విషపూరిత వ్యాఖ్యలకు గాను ప్రజ్ఞా సింగ్ ఠాకూర్, కంగనా రనౌత్ పై బిజెపి ఆనాడే కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుని ఉంటే నేడు ప్రజలు, సైనికులు, వితంతువులపై అవమానకర, విద్వేష మాటలు వచ్చి ఉండేవి కావు. కొంతమంది ప్రజాప్రతినిధులు ప్రధాన వార్తా స్రవంతిలో ఉండటానికి ఆలోచన రహితంగా ఏదిపడితే అది మాట్లాడటం, తరువాత క్షమాపణలు చెప్పటం, వ్యాఖ్యలను మీడియా వక్రీకరించిందని బుకాయించటం అలవాటైపోయింది. ఢిల్లీలో జరిగిన ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల సిఎంలు, డిప్యూటీ సిఎంల మీటింగ్‌లో కీలకమైన అంశాలపై మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని, నోరు జారొద్దని సుతి మెత్తగా మోడీ చేసిన హెచ్చరిక ఏమాత్రం పని చేస్తుందో వేచి చూడాలి. దేశఐక్యత, సంస్కృతి సంప్రదాయాలు, గౌరవ మర్యాదలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పే బిజెపి తమ నాయకులు ఇష్టాను రీతిగా మాట్లాడే మాటలను అదుపు చేయనట్లయితే ప్రజల విశ్వాసాన్ని కోల్పోక తప్పదు.

## ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అవకతవకలు ఉన్నాయంటూ ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన మడిపల్లి గ్రామ మహిళలు





తొలిఅడుగు, హుజురాబాద్, మే 29 : : ఇటివల తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఇష్టానుసారంగా సమీప బంధువులకు జాబితాలో పేరును చేర్చి నిజమైన లబ్ధిదారుల పేర్లు లేకపోవడంతోజమ్మికుంట మండలంలోని మడిపల్లి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి జమ్మికుంట ఎంపీడీవో కు అవకతవకాలపై వివరించి తిరిగి జాబితా తయారు చేయాలని ఇందిరమ్మఇండ్లు తయారు చేసే కమిటీ ఇస్తానుసారంగా తయారు చేయించారని వాపోయారు అట్టి అనేక అవకతవకలు జరిగాయి అంటూ వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య సీబీఎస్ఈ పాఠశాలను తక్షణమే నిలిపేయాలి



తొలిఅడుగు, నిజామాబాద్, మే 29 : అధికారిక గుర్తింపు లేకుండా విద్యా వ్యాపారం చేస్తున్న శ్రీ చైతన్య సీబీఎస్సీ పాఠశాలను తక్షణమే నిలిపేయాలని టీజీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యార్థి పరిషద్ ఆధ్వర్యంలో అక్రమంగా అడ్మిషన్స్ చేస్తున నిజామాబాద్ శ్రీ చైతన్య సీబీఎస్సీ కరికులం పాఠశాల అడ్మిషన్ ఫాం ను జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేశారు. ఇప్పటివరకు జిల్లా విద్యాధికారి గాని, మండల విద్యాధికారి గాని ఎలాంటి అనుమతులు ఇవ్వలేదన్నారని తెలిపారు. అనుమతులు లేని స్థితిలో కూడా పాఠశాల నిర్వాహకులు తల్లిదండ్రులకు దురుద్దేశ్యంతో అర్థంలేని హామీలతో అడ్మిషన్ ఫారాలు ఇచ్చి, ఇప్పటివరకు 400కు పైగా అడ్మిషన్లు చేపట్టారని తెలిపారు. ఇది పూర్తిగా విద్యా నియమావళికి విరుద్ధమని అన్నారు. ఈ అక్రమ అడ్మిషన్స్ తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు అడ్మిషన్ తీసుకున్న తల్లిదండ్రులకు వెంటనే వారి డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ అంశాన్ని తక్షణమే పరిశీలించి,అనుమతులు లేని పాఠశాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు లేని పక్షం లో పెద్ద సంఖ్యలో డీఈఓ కార్యాలయం ముట్టడిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ ,జిల్లా కార్యకర్తలు మహేష్,యశ్వంత్,ధర్మేంద్ మహేష్ పాల్గొన్నారు.

## దోస్త్ రెండవ దఫా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

- రేపటినుండి ఆన్ లైన్ లో దరఖాస్తుల స్వీకరణ
- ప్రిన్సిపల్ డాక్టర్ సైదా జైనబ్



తొలిఅడుగు, నిజామాబాద్, మే 29 : గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం శు క్రవారం నుండి రెండవ దఫా దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సైదా జైనబ్ తెలిపారు. వచ్చే నెల 8 వరకు విద్యార్థులు దోస్త్ వెబ్ సైట్ లో ఐడి క్రియేట్ చేసి తక్షణమే తమను సంప్రదించాలన్నారు. బీజెడ్ సీ, ఎంజెడ్ సీ, ఎంపీసీఎస్, ఎంఎస్ సీఎస్, బీబీఏ కోర్సులలో గిరిజన విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉందన్నారు. అర్హులైన అభ్యర్థులు తక్షణమే 9030729706 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

– డీఈవో అశోక్



తొలిఅడుగు, నిజామాబాద్, మే 29 : నిజామాబాద్ నగరంలోని స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కోటగల్లీ లో గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో అశోక్ హాజరై మాట్లాడారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు. ఈసందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను అభినందించారు. ప్రతి పాఠశాలలో రక్తదాన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సుమారుగా 40 మంది రక్తదానం చేశారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల విద్యశాఖ అధికారి సాయిరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఆంజనేయులు, సభ్యులు తోట రాజశేఖర్, రవి స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ధర్మేందర్,ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పూరి జగన్నాథ్ మండప నిర్మాణ పనులు ప్రారంభం

తొలి అడుగు, నిజామాబాద్, మే 29 : నిజామాబాద్ నగరంలోని పాత గంజ్ లో గల పూరి జగన్నాథ్ మండప నిర్మాణ పనులను గురువారం నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి ప్రారంభించారు. ఇస్కాన్ నిజామాబాద్ ద్వారకా నగర్ ఆధ్వర్యంలో జూన్ 20 నుంచి 27 వరకు జరగనున్న 8వ జగన్నాథ రథయాత్ర భాగవత సప్తాహ ఉత్సవాల నేపథ్యంలో ఈపనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ నిజామాబాద్ అధ్యక్షులు శ్రీమాన్ సిద్ధబలరాం దాస్, ఏఎంసీ సెక్రటరీ అపర్ణ, గ్రేడ్ 2 సెక్రటరీ శ్రీధర్,నిజామాబాద్ జిల్లా ప్రముఖులు, ఇస్కాన్ భక్త బృందం పాల్గొన్నారు.



# నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేయడమే జమాతే ఇస్లామీ హింద్ సమ్మర్ క్యాంప్ ధ్యేయం

**– ముగిసిన జమాతే ఇస్లామిక్ హింద్ సమ్మర్ క్యాంపు**




తొలిఅడుగు, మే 29 : జమాతే ఇస్లామి హింద్ సారపాక పట్టణ శాఖ ఆధ్వర్యంలో మే 25 నుండి మే 29 తేదీ వరకు 5 రోజులు పాటు సాజిదా మజీద్ లో ఇస్లామిక్ సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులుకు ఈ కార్యక్రమంలో ఖురాన్ పఠనం, ప్రవక్త (స.అ) జీవిత విశేషాలు, వ్యక్తిత్వ వికాసం, క్విజ్లతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఐదు రోజులు పాటు జరిగిన ఈ కార్యక్రమం లో ముఖ్య వక్తలుగా జమాతే ఇస్లామిక్ హింద్ సారపాక పట్టణ అధ్యక్షులు జహీర్ పాషా. జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేక్ నాగూర్ వలి (బాబా), షేక్ అబ్దుల్ సలీం. పాల్గొని ప్రసంగించారు నైతిక విలువలు వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేయటమే జమాతే ఇస్లామి హిందూ ముఖ్య ఉద్దేశం అన్నారు అనంతరం ఈ సమ్మర్ క్యాంప్ లో పాల్గొన విద్యార్థి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో జమాత్-ఎ-ఇస్లామీ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు

## నాట్కో ఫార్మా లాభం రూ 406 కోట్లు

తొలిఅడుగు, నాట్కో ఫార్మా మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికానికి రూ.406 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభం ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలంలో నమోదు చేసిన రూ.386.3 కోట్లతో పోలిస్తే ఇది ఐదు శాతం ఎక్కువ. ఇదే సమయంలో కంపెనీ ఆదాయం 16 శాతం పెరిగి రూ.1,287.3 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే క్యూ4లో కంపెనీ స్థూల లాభం 10.2 శాతం వృద్ధితో రూ.548 కోట్లుగా నమోదైంది. అయితే ఇదే సమయంలో నిర్వహణ లాభాలు మాత్రం 46.55 శాతం నుంచి 44.89 శాతానికి పడిపోయాయి. ఆర్థిక సంవత్సరం మొత్తానికి : 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి కంపెనీ రూ.4,784 కోట్ల ఆదాయంపై రూ.1,883.4 కోట్ల నికర లాభం నమోదు చేసింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2024-25లో ఆదా యం 16 శాతం పెరిగితే, నికర లాభం ఏకంగా 36 శాతం పెరిగింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) అంత ఆశాజనకంగా ఉండక పోవచ్చని కంపెనీ హెచ్చరించింది. కంపెనీ ఆదాయం 20 శాతం, నికర లాభం 30 శాతం వరకు క్షీణించే ప్రమాదం ఉందని తెలిపింది. అమెరికా మార్కెట్‌లో ఎదురవుతున్న ధరల ఒత్తిడి, అంతర్జాతీయ ఉద్రిక్తతలు, ఆర్ అండ్ డీ ఖర్చులు పెరిగిపోవడం ఇందుకు కారణమని పేర్కొంది.

## బిఎస్ఎన్ఎల్ మళ్లీ మెరిసింది..!




తొలిఅడుగు, ప్రభుత్వ రంగ టెలికం కంపెనీ బిఎస్ఎన్ఎల్ మరోమారు నికర లాభాలు సాధించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో రూ.240 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.849 కోట్ల నష్టాలను చవి చూసింది. 2024 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలోనూ రూ.262 కోట్ల నికర లాభాలు ఆర్జించింది. దీంతో 2007 తర్వాత వరుసగా రెండో త్రైమాసికంలోనూ లాభాలు ప్రకటించినట్లయ్యిందని కేంద్ర టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పేర్కొన్నారు. 10 సర్కిళ్లలో నికర లాభాలు సాధించినట్లు తెలిపారు. కాగా.. 2025 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నికర నష్టాలు రూ.2,247 కోట్లకు తగ్గాయి. ఇంతక్రితం 2023-24లో రూ.5,370 కోట్ల నష్టాలు చవి చూసింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో సంస్థ నిర్వహణ ఆదాయం 8 శాతం పెరిగి రూ.20,841 కోట్లకు చేరింది. 4జి, 5జి సేవలపై దృష్టి సారించడం ద్వారా వృద్ధిని కొనసాగించనున్నట్లు బిఎస్ఎన్ఎల్ సిఎండి రాబర్ట్ జె రవి పేర్కొన్నారు.

# కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరాలి



**– ఎమ్మెల్సీ బలుమూరు వెంకట్**

తొలిఅడుగు, నిజామాబాద్, మే 29 : రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో నిజామాబాద్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగిరేల ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్సీ బలుమూరు వెంకట్ పిలుపునిచ్చారు.నగరంలోని 25వ డివిజన్ గోన రెడ్డి కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన 6,7,8,22,23,24,25,26,28,45,50 డివిజన్లకు సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నగరంలో గతంలో ఉన్న ప్రభుత్వాల హయాంలో జరగని అభివృద్ధి ఈ 18 నెలల్లో జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ పదవులను పార్టీ కొరకు కష్టపడిన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఏ డివిజన్లో ఎన్ని ఓట్లు వచ్చాయో దాని ప్రకారమే పార్టీలో పదవులు ఉంటాయన్నారు.పార్టీ బలహీనంగా ఉందని నేతలు ఎవరు చెప్పవద్దని నేతల తీరు వల్లే పార్టీ బలహీన పడిందని అనుకోవాల్సి ఉంటుందన్నారు.ఈ సమావేశంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హుందాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.డివిజన్ లలోఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ వాటిని పరిష్కారం చేయించడంతోపాటు ప్రజలతో మమేకమై పని చేస్తే రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు గెలిచేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ సమావేశంలో నుడా చైర్మన్ ,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవేణు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజరెడ్డి ,నాయకులు శేఖర్ గౌడ్ ,రత్నాకర్ ,రాంభూపాల్, రామకృష్ణ, జావిద్ అక్రమ్, రామర్తి గోపి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్,6వ డివిజన్ అధ్యక్షుడు అంతిరెడ్డి విజయపాల్ రెడ్డి ,రేవతి తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికోత్పత్తి వెలవెల



తొలిఅడుగు, దేశ ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ సన్నగిల్లుతోంది. ప్రజల ఆదాయాలు తగ్గుముఖం పట్టడం, వ్యయాలు పెరగడంతో ఫలితంగా పారిశ్రామిక ఉత్పత్తి భారీగా పడిపోతోంది. ముఖ్యంగా తయారీ, విద్యుత్, మైనింగ్ రంగాలు పడకేయడంతో ప్రస్తుత ఏడాది ఏప్రిల్‌లో దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి) వృద్ధి 2.7 శాతానికి పతనమయ్యింది. ఇది ఎనిమిది నెలల కనిష్ట స్థాయి కావడం ఆందోళనకరం. గతేడాది ఇదే నెలలో ఐఐపి వృద్ధి 5.2 శాతంగా చోటు చేసుకుంది. దీంతో పోల్చితే దాదాపు సగం మేర పతనమయ్యిందని శుక్రవారం కేంద్ర గణంకాల శాఖ (ఎన్ఎస్ఒ) విడుదల చేసిన అధికారిక గణంకాలు స్పష్టం చేస్తోన్నాయి. ఎన్ఎస్ఒ రిపోర్ట్ ప్రకారం.. గడిచిన నెలలో తయారీ రంగం వృద్ధి 3.4 శాతానికి పరిమితమయ్యింది. ఈ రంగం 2024 ఇదే నెలలో 4.2 శాతం పెరుగుదలను సాధించింది. ఇదే సమయంలో గనుల రంగం 6.8 శాతం వృద్ధిని సాధించగా.. గడిచిన నెలలో 0.2 శాతానికి క్షీణించింది. మరోవైపు విద్యుత్ రంగం ఉత్పత్తి 1 శాతం మాత్రమే పెరిగింది. గతేడాది ఇదే నెలలో విద్యుత్ రంగం ఏకంగా 10.2 శాతం వృద్ధిని కనబర్చింది. 2025 ఏప్రిల్‌లో మిషనరీ, వాహనాలు, ఫ్యాక్టరీ, ముడి సరుకులు తదితర మూలధన వస్తువుల విభాగం మాత్రం 20.3 శాతం వృద్ధిని కనబర్చింది. గడిచిన నెలలో కాస్మోటిక్స్, ఆహారం, పానియాలు, ఇంధనం, వస్త్రాలు, పాదరక్షలు తదితర కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్ గూడ్స్ ఉత్పత్తి 1.7 శాతానికి పడిపోయింది. ఇలాంటి సాధారణ అవసరాలకు ఉపయోగించే వస్తువులను కూడా ప్రజలు కొనలేని స్థితికి తగ్గిపోతున్నారని స్పష్టం అవుతోంది. 2024 ఇదే నెలలో కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్స్ ఉత్పత్తి వృద్ధి 2.5 శాతంగా ఉంది. ఇదే నెలలో మౌలిక వసతులు, నిర్మాణ రంగం ఉత్పత్తుల వృద్ధి 8.5 శాతంగా ఉండగా.. 2025 ఏప్రిల్‌లో 4 శాతానికి పడిపోయింది. గడిచిన ఫిబ్రవరిలో ముడి చమురు, బొగ్గు, ఇనుము, వ్యవసాయ ఉత్పత్తులు తదితర వాటికి సంబంధించిన ప్రాథమిక వస్తువుల ఉత్పత్తి వృద్ధి 0.4 శాతానికి పడిపోయింది. ఇది అంతకుముందు ఏడాది ఫిబ్రవరిలో 7 శాతంగా నమోదయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి గీటురాయిగా భావించే పారిశ్రామికోత్పత్తి సూచీ పడిపోవడం.. మరోవైపు అమెరికా వాణిజ్య టారిఫ్ ప్రతికూల పరిణామాలు ఉపాధి, ఆదాయాలను దెబ్బతీయనుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# నూతన బిజెపి గజ్వేల్ పట్టణ కమిటీ నియామకం..

– గజ్వేల్ బిజెపి పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్..

తొలిఅడుగు, గజ్వేల్, మే 29 : భారతీయ జనతా పార్టీ గజ్వేల్ పట్టణ నూతన కమిటీని బిజెపి రాష్ట్ర శాఖ, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారు మరియు సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ గార్ల ఆదేశాల మేరకు గజ్వేల్ పట్టణ కమిటీ ని నియమించినట్లు గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ గారు తెలిపారు..

ఈ సందర్భంగా దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని నియమనిబంధనలు పాటించాలని రాబోయే స్థానిక గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో మెజార్టీ స్థానాలు గెలిచి మున్సిపల్ పై బిజెపి జెండా ఎగిరే విధంగా ప్రతీ కార్యకర్త, ప్రతీ పదాధికారి పనిచేయాలని క్రమశిక్షణతో పార్టీకి చేయాలని కమిటీ సభ్యుల ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.

గజ్వేల్ పట్టణ బిజెపి ఉపాధ్యక్షులుగా గజ్వేల్ కు చెందిన మైస విజయ్, ప్రజ్ఞాపూర్ కు చెందిన వడ్డేపల్లి ప్రసాద్, గజ్వేల్ కు చెందిన మహిళ నాయకురాలు చిన్నోజి నీరజ, సంగపల్లి కి చెందిన సంగెం కరుణాకర్, బిజెపి గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శిలుగా గజ్వేల్ కు చెందిన నాయని సందీప్ కుమార్, ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లె పహాడ్ చెందిన మాడ్గురి నరసింహ ముదిరాజ్, గజ్వేల్ పట్టణ బిజెపి కార్యదర్శిలుగా గజ్వేల్ కు చెందిన కొన్నే రాజశేఖర్ రెడ్డి, ప్రజ్ఞాపూర్ కు చెందిన తలారి రాజు ముదిరాజ్, గజ్వేల్ కు చెందిన చిక్కుడు ప్రసాద్, క్యాసారం కు చెందిన పంజాల శివకుమార్ గౌడ్, గజ్వేల్ పట్టణ కోశాధికారిగా ఆర్ అండ్ ఆర్ కాలనీ వేములగట్టుకు చెందిన లింగంపల్లి హరికుమార్ మరియు బిజెపి గజ్వేల్ పట్టణ కార్యవర్గ సభ్యులుగా కదుల్లా దేవేందర్, మార్కంట్టి పోచయ్య, సంగెపు పరుశరాములు, పుర నర్సింలు గౌడ్, నాగులపల్లి పవన్ కుమార్, దుద్దేడ గణేష్, మఠం ప్రమత్ నాథ్, గొల్లపల్లి కుమార్, 35 మంది సభ్యులుగా కమిటీ ఏర్పాటు చేస్తున్నాం అని ఈ కమిటీ తక్షణమే అమల్లోకి వస్తుందని గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ తెలిపారు.


భారతీయ జనతా పార్టీ
గజ్వేల్ నియోజకవర్గం, సిద్ధిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం


దేవులపల్లి మనోహర్ యాదవ్
బిజెపి అధ్యక్షులు
గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ
సెల్: 9618495422, 9640625422

ఇ.నెం. 1-50/1,
ముట్రాజ్‌పల్లి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్,
జిల్లా సిద్దిపేట, తెలంగాణ - 502278.
ఇ-మెయిల్ : manoharyadav254@gmail.com
తేది 29 - 05 - 2025

భారతీయ జనతా పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ గారు పట్టణ బి.జె.పి. నూతన కార్యవర్గ సభ్యులను ప్రకటించడం జరిగింది, ఈ కమిటి తక్షణమే అమలులోకి వస్తుంది.

| Sl.No. | Name of the BJP Executive Members | Contact Number |
|---|---|---|
| 1 | KADULLA DEVENDAR | 8897967611 |
| 2 | MARKANTI POCHAIAH | 9490784818 |
| 3 | SANGEPU PARSHARAMULU | 9701483490 |
| 4 | SHIVALINGU KARUNAKAR | 8710169097 |
| 5 | SHIVALINGU BAL RAJU | 9989280211 |
| 6 | PURA NARSIMLU GOUD | 9885419219 |
| 7 | PITLA ANJANEYULU | 9866490062 |
| 8 | KAPPA KISHOR BABU | 9963143503 |
| 9 | NAYINI BHAVANI | 9030045403 |
| 10 | MADGURI SHALINI | 8121166404 |
| 11 | NATHI SHYAMALA | 9676263468 |
| 12 | DHACHARAM MALLESHAM | 9849874163 |
| 13 | NAGULAPALLY PAWAN KUMAR | 9866908627 |
| 14 | DEVENDARA KAILASAM | 9052998979 |
| 15 | NETHI SRINIVAS | 9866132419 |
| 16 | ERRAM SOMESH | 9966382400 |
| 17 | CHENNOJI AKHILA | 9951261259 |
| 18 | GODUGU RAJU | 9030147988 |
| 19 | GULAM HAIDAR EQBAL | 9441204420 |
| 20 | KUMMARI KONDAL | 9989968002 |
| 21 | BADANAPURAM ROOPA | 6305084379 |
| 22 | DUDDEDA GANESH | 8309812430 |
| 23 | TALAMAINA RAJU | 8886011119 |
| 24 | SITHANNA BABU | 9908744782 |
| 25 | PUDHARI NARSIMULU | 9581687609 |
| 26 | VANTERU VENKAT REDDY | 9949431565 |
| 27 | GOLLAPALLY KUMAR | 9949539123 |
| 28 | MATAM PRAMATHA NATH | 8919911003 |
| 29 | SIRISILLA NAVEEN KUMAR | 9133624626 |
| 30 | NIKHIL GUPTA | 8885484989 |
| 31 | SIDDI SANTHOSH GUPTA | 8143656469 |
| 32 | AMIRYSHETTY VENKATESHAM | 9573688261 |
| 33 | SINGARAMAINA KANAKARAJU | 9908550351 |
| 34 | JAMALPUR SHYAM KUMAR | 9032993690 |
| 35 | UPPALA RAKESH CHARY | 9666420682 |

Gajwel Mandal President Siddipet District President District Samrachana Prabhari


భారతీయ జనతా పార్టీ
గజ్వేల్ నియోజకవర్గం, సిద్ధిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం

దేవులపల్లి మనోహర్ యాదవ్
బిజెపి అధ్యక్షులు
గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ
సెల్: 9618495422, 9640625422

ఇ.నెం. 1-50/1,
ముట్రాజ్‌పల్లి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్,
జిల్లా సిద్దిపేట, తెలంగాణ - 502278.
ఇ-మెయిల్ : manoharyadav254@gmail.com
తేది 29 - 05 - 2025

భారతీయ జనతా పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ గారు పట్టణ బి.జె.పి. నూతన కమిటిని ప్రకటించడం జరిగింది, ఈ కమిటి తక్షణమే అమలులోకి వస్తుంది.

| S.No | Designation | Name | Mobile No. |
|---|---|---|---|
| 1 | President | DEVULAPALLY MANOHAR YADAV | 9618495422 |
| 2 | Vice President | MAISA VIJAY | 9553300771 |
| 3 | Vice President | VADDEYPALLY PRASAD | 9703737908 |
| 4 | Vice President | SANGEM KARUNAKAR | 9989784143 |
| 5 | Vice President | CHENNOJI NEERAJA | 9959919523 |
| 6 | General Secretary | NAYINI SANDEEP KUMAR | 9985050403 |
| 7 | General Secretary | MADUGURI NARSIMHA MUDHIRAJ | 9133411234 |
| 8 | Secretary | KONNE RAJA SHEKAR REDDY | 9030055225 |
| 9 | Secretary | TALARI RAJU MUDHIRAJ | 7330984021 |
| 10 | Secretary | CHIKKUDU PRASAD MUDHIRAJ | 9666755850 |
| 11 | Secretary | PANJALA SHIVAKUMAR GOUD | 7569834383 |
| 12 | Treasurer | LINGAMPALLY HARI KUMAR | 9000576070 |

Gajwel Municipal President Siddipet District President District Samrachana Prabhari

# మండల కాంగ్రెస్ లో భగ్గుమన్న ( పాత , కొత్త ) వర్గ పోరు



తొలిఅడుగు, హుజూరాబాద్, మే 29 : ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీలో భగ్గుమన్న వర్గ పోరులో మండలానికి చెందిన ఇరువురు కాంగ్రెస్ నాయకులు కొట్టుకున్న సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసు కుంది. సోషల్ మీడియాకు సంబంధించిన విషయంలో ఇల్లందకుంట మండల ఎన్.ఎస్. యు.ఐ అధ్యక్షులు పసునూటి అన్వేష్ పై, భోగంపాడుకు చెందిన సామల రాజిరెడ్డి, బత్తుల మల్లేష్, భాస్కర్ లు దాడి చేయ , అన్వేష్ పై పెదవి పగలడంతో పాటు తలపై ఒంటిపై బలమైన గాయాలు కాగా హుటా హుటిన అతనిని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్సను అందించడం జరిగిందని, అతని పై పెదవికి ఒక కుట్టు పడిందని, తలపై ఒంటిపై తీవ్ర గాయాలయ్యా యని అతని స్నేహితులు తెలిపారు. హుజూరా బాద్ నియోజకవర్గంలో ప్రణవ్, బల్మూరి వర్గాల మధ్య వర్గ పోరుతో కాంగ్రెస్ పార్టీ ఉందని, ప్రణవ్ బాబు బల్మూరి వర్గానికి ప్రాధాన్యత ఇవ్వకుండా అణిచివేతకు గురి చేస్తున్నారని పలువురు బల్మూరి వర్గ నాయకులు కార్యకర్తలు వాపోతున్నారు. ఆ మధ్యనే ప్రణవ్ బాబు సమక్షంలోనే బల్మూరి వర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బాహాటంగానే ప్రణవ్ బాబును ఇదే విషయమై ప్రశ్నించడంతో కొంత గొడవకు దారి తీయగా ప్రణవ్ బాబు కలగజేసుకుని వారికి సర్ది చెప్పడంతో గొడవ సద్దుమనిగింది. ఈ సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరించి కాంగ్రెస్ నాయకుల మధ్య సయోధ్యకుదురుస్తేనే పార్టీకి బలం చేకూరుతుందని లేకపోతే హుజూరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలహీన పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# గౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సీడ్స్ ఫర్టిలైజర్ షాప్ లో తనిఖీలు నిర్వహించిన గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శేషయన

– నకిలీ విత్తనాలు నకిలీ పురుగుల మందులతో రైతులను మోసం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం

– రైతులు ఎరువుల మందులు విత్తనాలు కొనేటప్పుడు తప్పకుండా షాపు నుండి బిల్లు రసీదు తీసుకోవాలి



తొలిఅడుగు, గజ్వేల్, మే 29 : కుల్ల విత్తనాలు, విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దన్నారు. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ మరియు ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు తరచూగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. మరియు ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీలలో గౌరారం ప్రొబిషనరీ ఎస్ఐ కీర్తిరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు నాయకుల అక్రమ అరెస్ట్




తొలిఅడుగు, హుజూరాబాద్, మే 29 : ఈరోజు హుజూరాబాద్ నియోజకవర్గంలోని దళిత బంధు సాధన సమితి సభ్యులను అక్రమ అరెస్ట్ చేసిన పోలీసులు దళిత బంధు రెండవ విడత గ్రౌండింగ్ ప్రక్రియ మొదలుపెట్టారు అయినప్పటికీ ఈరోజు కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి కరీంనగర్ కి వస్తున్నారు అని సాధన సమితి సభ్యులు ఎక్కడ వాళ్లను అడ్డుకుంటారో అని భావించి ముందస్తు అరెస్ట్ చేపించిన కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని దళితబంధు సాధన సమితి పూర్తిగా ఖండిస్తున్నాం మండల ఇంచార్జి అకినపల్లి ఆకాష్ల శనిగరం రవీందర్, శనిగరం రాజు , శనిగరం సమ్మయ్య శనిగరం బుచ్చయ్య లను హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు .

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

– బీసీ ఆజాదీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమరి శ్రీనివాస్

– హుజూరాబాద్ ఏసిపి, మున్సిపల్ కమిషనర్ కు విన్నపం



తొలిఅడుగు, హుజూరాబాద్, మే 29 : హుజూరాబాద్ లో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ బీసీ ఆజాదీ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుకమరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ పద్మశాలి కుల సంఘాల నాయకులతో కలిసి హుజూరాబాద్ ఏసిపి మాధవి, మున్సిపల్ కమిషనర్ లకు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హుజూరాబాద్ లో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, పలువురు మృత్యువాత చెందడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. ఇటీవలే ఈ విషయం పై విశాల భారతి పత్రికలో ప్రత్యేక కథనం ప్రచురణ కావడం జరిగిందని తెలిపారు.హుజూరాబాద్ చౌరస్తాలో ప్రైవేటు బ్యాంకు ఉద్యోగి మరణించిన సంగతి అందరినీ కలచివేసిందని ఇలాంటి సంఘటనలు హుజూరాబాద్ గతంలో చాలా పోట్లు జరిగాయని అన్నారు. హుజూరాబాద్ చౌరస్తా లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి, జమ్మికుంట కు వెళ్లే మార్గం, బస్సు డిపో,సైదపూర్ క్రాస్, పరకాల క్రాస్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేస్తే చాలా వరకు ప్రమాదాలను నివారించవచ్చును అని, మేజర్ ప్రాంతాల్లో సిసి కెమెరా లను అమర్చాలని కోరారు.బస్టాండ్ ప్రాంగణం మొదట్లో ఆటోలు,టూ వీలర్ వెహికల్స్ ఉండడంతో బస్సులు వెళ్లడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.దీంతో ఆ ప్రాంతం అంతా ట్రాఫిక్ జామ్ అవుతుందని ఆ సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, భవిష్యత్తులో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలని బీసీ ఆజాదీ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కమిటీ తరఫున కోరుతున్నామని అన్నారు.ఈ బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ సంఘం సత్యనారాయణ, బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి మల్లేష్ గౌడ్, కూరపాటి రామచంద్రం, పంజాల వెంకటేశ్వర్లు, నిమ్మల ఇస్మాయిలా, నాయి బ్రాహ్మణ సంఘం డైరెక్టర్ నడిగోటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైనల్ బెర్త్ ఎవరికో..?



తొలిఅడుగు, ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్)లో లీగ్ దశ పోటీలు ముగిసాయి. అందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ.. పంజాబ్ కింగ్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు ఈసారి టాప్-2 బెర్త్‌ల్లో నిలిచాయి. భారీ అంచనాలతో బరిలోకి దిగిన డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు ఈసారి ప్లే-ఆఫ్స్‌కు చేరడంలో విఫలమయ్యాయి. ఈ క్రమంలో గురువారం జరిగే ప్లే-ఆఫ్స్‌లో పంజాబ్, బెంగళూరు జట్లు ఫైనల్ బెర్త్ కోసం అమీ తుమీ తేల్చుకోనున్నాయి. పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచి జట్ల మధ్య క్వాలిఫయర్-1 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుతుంది. ఐపిఎల్ చరిత్రలో ఆర్సీబీ ప్లే-ఆఫ్స్‌కు చేరడం ఇది పదోసారి. బెంగళూరు జట్టు మూడుసార్లు(2009, 2011, 2016) ఫైనల్‌కు చేరినా.. ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేకపోయింది. ఐపిఎల్ చరిత్రలో 15 ప్లే-ఆఫ్స్ మ్యాచ్‌లు ఆడిన ఆర్సీబీ.. ఐదు మ్యాచ్‌ల్లో గెలిచి, పదింట ఓడింది. ప్లే ఆఫ్స్‌లో ఆర్సీబీని అత్యంత దురదృష్టమైన జట్టు అని అంటారు. లీగ్ దశలో చెలరేగి ఆడే ఈ జట్టు నాకౌట్ మ్యాచ్‌లు వచ్చే సరికి ఢలా పడిపోతుంది. కానీ ఈసారి పరిస్థితి కాస్త భిన్నంగా కనిపిస్తుంది. ఆర్సీబీ ఈ సీజన్‌లో చాలా కాన్ఫిడెంట్‌గా ఉంది. ఇందుకు లక్నోతో జరిగిన చివరి లీగ్ మ్యాచ్ నిదర్శనం. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ 228 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించింది. విరాట్ కోహ్లి, సాల్ట్, లివింగ్‌స్టోన్, జితేశ్ శర్మ, షెఫర్డ్, మయాంక్ అగర్వాల్ అద్భుత ఫామ్‌లో ఉన్నారు. సూపర్ ఫామ్‌లో ఉన్న ఆర్సీబీ జట్టు లక్నోపై నాలుగు వికెట్లు కోల్పోయినా ఏ మాత్రం ఒత్తిడికి లోనుకాకుండా అబ్బురపడే విజయం సాధించింది. ఇక పంజాబ్ కింగ్స్‌ను ఏమాత్రం తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. ఆ జట్టు లీగ్‌లో ఆడిన 14 మ్యాచుల్లో ఏకంగా 9మ్యాచుల్లో విజయాలను నమోదుచేసుకుంది. ఢిల్లీతో మ్యాచ్ రద్దు కావడంతో ఒక పాయింట్ దక్కింది. ఇక లీగ్ దశలో బెంగళూరుపై 5వికెట్ల తేడాతో విజయం సాధించిన ఘన పంజాబ్‌దే. ఇక చివరి లీగ్ మ్యాచ్‌లో పంజాబ్ జట్టు ఏకంగా ఐదుసార్లు ఛాంపియన్ ముంబయి ఇండియన్స్‌ను చిత్తుచేసి గ్రూప్ టాపర్‌గా నిలిచింది. అత్యధిక ధరకు పంజాబ్ చెంతకు చేరిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అద్భుత ప్రదర్శనతో ఆ జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నాడు. యువ బ్యాటర్ ప్రియాన్ష్ ఆర్యా, ప్రభ్ సిమ్రన్, ఇంగ్లిస్, శశాంక్ సింగ్, స్టొయినీస్, జాన్సెన్‌ను ఏమాత్రం తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. ఈ క్రమంలో పంజాబ్-బెంగళూరు జట్ల మధ్య జరిగే తొలి క్వాలిఫయర్ మ్యాచ్ హెూరాహెూరీగా సాగడం ఖాయ

## మూడోరౌండ్‌కు పోలిని, జంగ్



తొలిఅడుగు, ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్ మూడోరౌండ్‌లోకి ఇటలీకి చెందిన 4వ సీడ్ జాస్మినే పోలిని, చైనాకు చెందిన 8వ సీడ్ జంగ్ క్విన్‌వెన్ దూసుకెళ్లారు. బుధవారం జరిగిన రెండోరౌండ్ పోటీలో 2024 ఫ్రెంచ్ ఓపెన్ రన్నరప్ పోలిని 6-3, 6-3తో ఆస్ట్రేలియాకు చెందిన అజ్లా టోమ్జానోవిక్‌ను చిత్తుచేసింది. మూడోరౌంఐడ్‌లో పోలిని ఉక్రెయిన్‌కు చెందిన యూలియా లేదా రష్యాకు చెందిన పొటోపోవా మ్యాచ్ విజేతతో తలపడనుంది. పారిస్ ఒలింపిక్ ఛాంపియన్, చైనాకు చెందిన జంక్ క్విన్‌వెన్ 6-2, 6-3తో అన్‌సీడెడ్, కొలంబియాకు చెందిన అరాంగోపై వరుససెట్లలో విజయం సాధించింది. ఇతర పోటీల్లో టాప్‌సీడ్ ఇగా స్వైటెక్, 22వ సీడ్, డెన్మార్క్‌కు చెందిన టూసన్, 13వ సీడ్, ఉక్రెయిన్‌కు చెందిన స్విటోలినా 7-6(7-4), 7-5తో బోండార్(హంగేరీ)పై విజయం సాధించి మూడోరౌండ్‌కు చేరారు. మరో పోటీలో 18వ సీడ్ వేకిక్(క్రొయేషియా), 14వ సీడ్ ముఛోవా(చెక్ రిపబ్లిక్) అన్‌సీడెడ్ క్రీడాకారిణుల చేతిలో ఓటమిపాలయ్యారు. వేకిక్ 2-6, 6-4, 6-7(3-10)తో పెరా(అమెరికా), ముఛోవా 3-6, 6-2, 1-6తో పెర్న్వ(అమెరికా) చేతుల్లో పరాజయాన్ని చవిచూశారు. ఇక పురుషుల సింగిల్స్‌లో 2వ సీడ్, కార్లోస్ అల్కరాజ్, 9వ సీడ్, ఇటలీకి చెందిన మసెట్టి ప్రత్యర్థులను చిత్తుచేసి మూడోరౌండ్‌కు చేరారు. స్పెయిన్ యువ సంచలనం, 2024 టైటిల్ విజేత అల్కరాజ్ 6-1, 4-6, 6-1, 6-2తో ఫరోజోసన్(హంగేరీ)పై, మసెట్టి 6-4, 6-0. 6-4తో గాలన్(కొలంబియా)పై విజయం సాధించి మూడోరౌండ్‌కు చేరారు. మరో పోటీలో 7వ సీడ్ రూఢ్(నార్వే) అనూహ్యంగా రెండోరౌండ్‌లో అన్‌సీడెడ్ చేతిలో ఓటమిపాలయ్యాడు. హెూరాహెూరీ పోరులో రూఢ్ 6-2తో తొలిసెట్ గెలిచినా.. ఆ తర్వాత 4-6, 1-6, 0-6తో మిగిలిన మూడు సెట్లను చేజార్చుకొన్నాడు. రూఢ్‌పై పోర్చుగల్‌కు చెందిన బోర్జెస్ సంచలన విజయం నమోదు చేసుకొని మూడోరౌండ్‌కు చేరాడు.

## 400మీ. మిక్స్‌డ్ రిలేలో భారత్‌కు టైటిల్




తొలిఅడుగు, ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో మన అథ్లెట్లు పతకాలు కొల్లగొడుతున్నారు. బుధవారం జరిగిన 4ఐ400మీ. మిక్స్‌డ్ రిలేలో భారత్ టైటిల్‌ను చేజిక్కించుకుంది. ఫైనల్లో భారత అథ్లెట్ల బృందం 3నిమిషాల 18:12సెకన్లలో గమ్యానికిచేరారు. రూపల్ చౌదరి, సంతోష్ కుమార్, తమిళరాసన్, విశాల్, శుభా వెంకటేశన్‌లతో కూడిన భారత బృందం బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. 2023లో తొలిసారి స్వర్ణ పతకం చేజిక్కించుకున్న భారత బృందం.. 2019లో రజత పతకానికే పరిమితమైంది. చైనా (3:20.52సెకన్లు), శ్రీలంక (3:21.95సెకన్లు) రజత, కాంస్య పతకాలను చేజిక్కించుకున్నాయి. డెకథ్లాన్‌లో తేజస్విన్ శంకర్ రజత పతకాన్ని సాధించాడు. ఫైనల్‌కు చేరిన ఎనిమిది మంది అథ్లెట్ల మధ్య జరిగిన పతక పోరులో తేజస్విన్ 7,618పాయింట్లతో రెండోస్థానంలో నిలిచి రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఫీ షియాంగ్(చైనా) 7,534పాయింట్లు స్వర్ణ పతకం సాధించగా.. జపాన్‌కు చెందిన కిసుకే ఒకోడా 7,602పాయింట్లు కాంస్య పతకం సాధించారు. మహిళల 400మీ. పరుగులో రూపల్ చౌదరి, 1500మీ. పరుగులో పూజ, పురుషుల ట్రిపుల్ జంప్‌లో ప్రవీన్ చిత్రవేల్ రజత పతకాలను సాధించారు. ఏకైక కాంస్య పతకాన్ని పురుషుల 1500మీ. పరుగులో యువాన్ షా సాధించాడు. రెండోరోజు భారత్‌కు ఆరు పతకాలు దక్కాయి. ఇందులో ఒక స్వర్ణ, నాలుగు రజత పతకంతోపాటు మరో కాంస్య పతకం దక్కింది. రెండోరోజు పోటీలు ముగిసేసరికి భారత్ పతకాల పట్టికలో 2వ స్థానానికి ఎగబాకింది.

## శిఖర్ ధావన్ ఎమోషనల్ మెసేజ్..



తొలిఅడుగు, శిఖర్ ధావన్, అయేషా ముఖర్జీల మధ్య 2023లో విడాకులు మంజూరయ్యాయి. విడాకుల సమయంలో ఢిల్లీ కోర్టు అయేషా చేసిన "మానసిక క్రూరత్వం" కారణంగా ధావన్‌కు విడాకులు ఇచ్చింది. అయితే, జొరావర్ కస్టడీ అయేషా వద్దనే ఉంది. ధావన్‌కు పరిమితమైన సందర్శన హక్కులు, వీడియో కాల్స్ ద్వారా సంభాషించే అవకాశం మాత్రమే లభించింది. భారత క్రికెటర్ శిఖర్ ధావన్ తన వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొంటున్న సవాళ్లను గురించి తరచుగా బహిరంగంగానే మాట్లాడుతుంటాడు. తన కుమారుడు జొరావర్‌తో దూరంగా ఉండటం వల్ల కలిగే మానసిక వేదనను ఆయన పలు సందర్భాల్లో పంచుకున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఒక పోడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ, జొరావర్‌కు తండ్రిగా ఒక ముఖ్యమైన సందేశాన్ని అందించాడు. ఈ సందేశం ఎంతో భావోద్వేగభరితంగా సాగింది. రానున్న 20 సంవత్సరాల తర్వాత జొరావర్ 31-32 ఏళ్ల వయసులో ఉంటాడని శిఖర్ ధావన్ ఆ పోడ్‌కాస్ట్‌లో పేర్కొన్నాడు. అప్పుడు తన కుమారుడికి తాను చెప్పదలుచుకున్న విషయం ఒక్కటే అని, అది "నువ్వు ఏది చేసినా సంతోషంగా ఉండు. సంతోషంగా ఉండటానికి మార్గం నీలోపల వెతుక్కోవడమే. నీ లోపల ఉన్న లోపాలను గుర్తించు, నీ బలాన్ని తెలుసుకో, వాటిని మెరుగుపరచుకో. అంతే, నువ్వు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను" అంటూ శిఖర్ ధావన్ తెలిపాడు. తన కుమారుడు జొరావర్ తనతో ఇప్పుడు మాట్లాడటం లేదని, అయితే తాను ఆధ్యాత్మికంగా అతనితో కనెక్ట్ అయి ఉన్నానని శిఖర్ ధావన్ గతంలో కూడా వెల్లడించాడు. తాను జొరావర్‌ను కౌగిలించుకుంటున్నట్లు, ప్రేమను పంచుకుంటున్నట్లు భావిస్తున్నానని ఆయన చెప్పుకొచ్చాడు. జొరావర్ తనతో ఉండాలనుకుంటే, తాను ఎప్పుడూ అతని కోసం ఉంటానని ధావన్ భావోద్వేగంగా తెలిపాడు. ఇది తండ్రిగా తన బాధ్యత అని ఆయన అన్నాడు. శిఖర్ ధావన్, అయేషా ముఖర్జీల మధ్య 2023లో విడాకులు మంజూరయ్యాయి. విడాకుల సమయంలో ఢిల్లీ కోర్టు అయేషా చేసిన "మానసిక క్రూరత్వం" కారణంగా ధావన్‌కు విడాకులు ఇచ్చింది. అయితే, జొరావర్ కస్టడీ అయేషా వద్దనే ఉంది. ధావన్‌కు పరిమితమైన సందర్శన హక్కులు, వీడియో కాల్స్ ద్వారా సంభాషించే అవకాశం మాత్రమే లభించింది. ఈ పరిమితుల కారణంగా, ధావన్ తన కుమారుడిని కలవడానికి, అతనితో మాట్లాడటానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిలో శిఖర్ ధావన్ పడుతున్న బాధను అతని మాటలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. తన కుమారుడికి తండ్రి ప్రేమను పంచుకోవడానికి ఆయన తపిస్తున్న తీరు అందరినీ కదిలిస్తోంది. క్రికెట్‌లో తన అద్భుతమైన ప్రదర్శనతో అభిమానుల హృదయాలను గెలుచుకున్న ధావన్.. వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొంటున్న ఈ సవాలును కూడా మానసిక ధైర్యంతో ఎదుర్కొంటున్నాడు. జొరావర్ ఎప్పటికీ తన గుండెల్లోనే ఉంటాడని, తన ప్రేమ ఎప్పుడూ తన కుమారుడికి ఉంటుందని శిఖర్ ధావన్ సందేశం ఎంతో మందికి స్ఫూర్తినిస్తోంది.